ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -162 పేజీలు - 8 వెల ₹03/- శనివారం 19 సెప్టెంబర్ 2026

పన్నుల వసూళ్లలో భారీ జోరు..

రూ.12.12 లక్షల కోట్లు దాటిన ఆదాయం!

నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లలో 13 శాతం పెరుగుదల

స్థూల పన్ను వసూళ్లు రూ.14.3 లక్షల కోట్లు

కార్పొరేట్ పన్నులో 19.48 శాతం వృద్ధి

ఎస్‌టీటీ వసూళ్లలో 53 శాతం పెరుగుదల

అడ్వాన్స్ ట్యాక్స్ వసూళ్లు 16.18 శాతం పెరుగుదల

ద్రవ్యలోటు లక్ష్యంలో 26.8 శాతం నమోదు



2లో.

‘ఓట్ల చోరీ, ప్రభుత్వం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ కూడా’

టీఎంసీ పేరు, గుర్తును తాత్కాలికంగా ఫ్రీజ్ చేసిన ఎన్నికల సంఘం

మమతా వర్గానికి రాహుల్ గాంధీ మద్దతు -ఈసీ, బీజేపీపై రాహుల్ తీవ్ర ఆరోపణలు

ఢిల్లీ సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)

పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పేరు, ఎన్నికల గుర్తును ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేయడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ వర్గానికి మద్దతు ప్రకటించిన ఆయన.. బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి ప్రతిపక్ష పార్టీలను చీల్చేందుకు ప్రయత్నిస్తున్నాయని మిగతా 2లో...





2లో.

దానంపై అనర్హత వేటు

దానం నాగేందర్‌కు హైకోర్టులో షాక్..

ఎమ్మెల్యేగా అనర్హత వేటు!

2024 ఏప్రిల్ 23 నుంచే అనర్హత వర్తింపు

స్పీకర్ నిర్ణయాన్ని తప్పుబట్టిన ధర్మాసనం

బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన దానం

కాంగ్రెస్ తరపున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ

ఏలేటి, కౌశిక్‌రెడ్డి వేర్వేరు పిటిషన్లు

ఖైరతాబాద్ స్థానం ఖాళీగా అయినట్లు స్పష్టీకరణ

22 వేల కోట్లు 20 వేల జాబ్స్

రూ.22,177 కోట్ల విలువైన 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం

పోర్టు ఆధారిత అభివృద్ధిపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి.. ఒకేసారి 28 ప్రాజెక్టులు..

20,000 ఉద్యోగాలు


ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 19,739 మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు

ఏపీని హార్డ్‌వేర్, పోర్టు ఆధారిత పారిశ్రామిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం

ఎగుమతుల ర్యాంకింగ్‌లో దేశంలోనే 10వ స్థానంలో నిలిచిన తిరుపతి జిల్లా

ఆమోదం పొందిన ప్రాజెక్టులను 6 నెలల్లో ప్రారంభించాలని సీఎం ఆదేశం





అమరావతి సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.22,177.84 కోట్ల విలువైన 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో కొత్తగా 19,739 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. ఇంధన, ఐటీ, ఆహార శుద్ధి, తయారీ, పర్యాటక రంగాలకు చెందిన ఈ ప్రతిపాదనలతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. మిగతా 2లో...

ప్రతిభా కేంద్రాలుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు..

ఏఐ స్కిల్స్ తప్పనిసరి: నారా నారా లోకేశ్

నిమ్మకూరులో ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీ ఏర్పాటుకు ఆమోదం

10స్కూళ్లను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయం

విద్యార్థులకు ఏఐ స్కిల్స్‌తో పాటు కంప్యూటర్ ల్యాబ్స్ తప్పనిసరి

సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం



అమరావతి సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలను (ఏపీఆర్ఎస్) ప్రతిభావంతులను తయారుచేసే అత్యుత్తమ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో శుక్రవారం ఆయన అధ్యక్షతన ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ 59వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ విద్యావ్యవస్థను సమూలంగా బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, “ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు మిగతా 2లో...

అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు

విచారణకు హాజరు కావాలంటూ నోటీసుల్లో పేర్కొన్న వైనం

ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వ్యవహారాల్లో నోటీసులు



2లో.

రాయలసీమ పౌరుషం ఏమిటో చూపిస్తాం

సీమ ప్రాంత అభివృద్ధికి ప్రతిరూపంగా కొత్త పార్టీ రాబోతోందన్న విజయసాయిరెడ్డి

అనంతపురం సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త శకం ప్రారంభం కాబోతోందని, రాయలసీమ ప్రాంత అభివృద్ధి, స్థానిక ప్రజల ఆత్మగౌరవానికి ప్రతిరూపంగా త్వరలోనే నూతనమిగతా 2లో...



దుగరాజపట్నంలో భారీ షిప్‌యార్డ్..



22ఏ భూముల సమస్యలపై హైలెవల్ కమిటీ!

ఛైర్మన్‌గా సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్

ఇద్దరు ఉన్నతాధికారులు సభ్యులుగా నియామకం

భూ యజమానుల విజ్ఞప్తుల పరిశీలన

క్షేత్రస్థాయి సమస్యలపై కమిటీ దృష్టి

పరిష్కారానికి కార్యాచరణ రూపొందించనున్న కమిటీ



హైదరాబాద్ సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)

తెలంగాణలో సెక్షన్ 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాకు సంబంధించి భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెండింగ్ విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించేందుకు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.మిగతా 2లో...

ప్రతిపక్షమే ప్రభుత్వ టార్గెట్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఫార్ములా ఈ కార్ కేసులో కోర్టుకు హాజరు

అక్టోబర్ 30కి విచారణ వాయిదా



హైదరాబాద్ సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతిపక్షాన్ని టార్గెట్ చేయడంపైనే దృష్టి పెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఫార్ములా ఈ-కార్ రేసులో శుక్రవారం ఆయన నాంపల్లి ఏసీబీ కోర్టుకు హాజరయ్యారు. ఆయనతో పాటు ఈ కేసులో ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి,మిగతా 2లో...

రూ.15 వేల కోట్ల పెట్టుబడి!

ఎండీఎల్‌తో ఏపీ ప్రభుత్వ ఎంవోయూ -45 వేల మందికి ఉపాధి అవకాశాలు

-ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల సామర్థ్యం

అమరావతి సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్‌లో షిప్‌బిల్డింగ్ రంగానికి భారీ ఊతం లభించనుంది. దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటు చేసేందుకు 'మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్' (ఎండీఎల్)తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సచివాలయంలో ఎండీఎల్, 'నేషనల్ షిప్‌బిల్డింగ్ అండ్ హెవీ ఇండస్ట్రీస్ పార్క్-ఏపీ' (ఎన్ఎస్‌హెచ్ఐపీ-ఏపీ) మధ్య ఎంవోయూ జరిగింది.మిగతా 2లో...

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

పన్నుల వసూళ్లలో భారీ జోరు..

ఢిల్లీ సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)

కేంద్ర ప్రభుత్వానికి పన్నుల ఆదాయం భారీగా పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 17 వరకు నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 13 శాతం పెరిగి రూ.12.12 లక్షల కోట్లకు చేరాయి. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) శుక్రవారం విడుదల చేసిన గణాంకాల్లో ఈ వివరాలు వెల్లడయ్యాయి.ఇదే సమయంలో స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 15 శాతానికి పైగా పెరిగి రూ.14.3 లక్షల కోట్లకు చేరాయి. కార్పొరేట్ పన్ను వసూళ్లు 19.48 శాతం పెరిగి సుమారు రూ.5.56 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. వ్యక్తిగత ఆదాయ పన్ను, హిందూ అవిభక్త కుటుంబాల (హెచ్‌యూఎఫ్) నుంచి వచ్చిన వసూళ్లు 6 శాతం పెరిగి రూ.6.16 లక్షల కోట్లకు పైగా చేరాయి.సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్‌టీటీ) వసూళ్లలోనూ భారీ పెరుగుదల కనిపించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 53 శాతం పెరిగి రూ.40,214 కోట్లకు చేరాయి. పన్ను రిఫండ్ల జారీ కూడా 29 శాతానికి పైగా పెరిగి రూ.2.2 లక్షల కోట్లను దాటింది.మరోవైపు సెప్టెంబర్ 17 వరకు అడ్వాన్స్ ట్యాక్స్ వసూళ్లు 16.18 శాతం పెరిగి రూ.5.22 లక్షల కోట్లకు చేరాయి. ఇందులో కార్పొరేట్ అడ్వాన్స్ ట్యాక్స్ 18 శాతం పెరిగి రూ.4.16 లక్షల కోట్లుగా, నాన్-కార్పొరేట్ అడ్వాన్స్ ట్యాక్స్ 9.24 శాతం పెరిగి రూ.1.06 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.ఇక ఏప్రిల్-జూలై మధ్య నాలుగు నెలల్లో కేంద్ర ప్రభుత్వ ద్రవ్యలోటు రూ.4.55 లక్షల కోట్లుగా ఉంది. పూర్తి ఆర్థిక సంవత్సర లక్ష్యంలో ఇది 26.8 శాతం. గత ఏడాది ఇదే కాలంలో ద్రవ్యలోటు రూ.4.7 లక్షల కోట్లు ఉండగా.. ఈసారి కొంత తగ్గింది. 2026-27లో ద్రవ్యలోటును జీడీపీలో 4.3 శాతానికి పరిమితం చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.

దుగరాజపట్నంలో భారీ షిప్‌యార్డ్..

మొదటిపేజీ తరువాయి

వచ్చే ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుపై ఎండీఎల్ సుమారు రూ.15 వేల కోట్లు పెట్టుబడి పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 45 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. షిప్‌బిల్డింగ్‌తో పాటు మెరైన్ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, సర్వీసులు, అనుబంధ పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.ప్రతిపాదిత షిప్‌యార్డ్ ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల నౌకల నిర్మాణ సామర్థ్యంతో ఏర్పాటు కానుంది. ట్యాంకర్లు, బల్క్ క్యారియర్లు, కంటైనర్ నౌకలు, ఎల్ఎన్‌జీ క్యారియర్లు, భారీ ప్రత్యేక నౌకలను ఇక్కడ నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్‌లో సామర్థ్యాన్ని మరింత పెంచుకునే అవకాశం ఉంటుంది.దుగరాజపట్నంలో షిప్‌బిల్డింగ్-కమ్-పోర్ట్ క్లస్టర్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. టెక్నో-ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ ప్రకారం షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ యార్డ్‌కు సుమారు రూ.29,254 కోట్లు, పోర్టు అభివృద్ధికి రూ.9,513 కోట్ల వ్యయం అవుతుందని అంచనా.

రాయలసీమ పౌరుషం ఏమిటో చూపిస్తాం

మొదటిపేజీ తరువాయి

ప్రాంతీయ రాజకీయ పార్టీ రాబోతోందని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వెల్లడించారు. అనంతపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, టీడీపీ, వైసీపీ రెండూ కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యమిచ్చాయని... అసలైన రాయలసీమ పౌరుషాన్ని, ప్రాంతీయ సంక్షేమాన్ని కాపాడే బాధ్యతను తమ నూతన పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులవుతున్నా రెడ్డి కార్పొరేషన్‌ను ఎందుకు పునరుద్ధరించలేదని ఆయన నిలదీశారు. రాష్ట్ర విభజన అనంతరం సీమ ప్రాంతానికే చెందిన నాయకులు ముఖ్యమంత్రులుగా పనిచేసినప్పటికీ, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేశారని దుయ్యబట్టారు. చంద్రబాబు, జగన్ కుటుంబాలు కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయం చేస్తూ, సీమ నుంచి ప్రజల వలసలకు ప్రధాన కారణమయ్యారని ఆరోపించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే యువత భాగస్వామ్యంతో సీమను తిరిగి 'రతనాల సీమ'గా మారుస్తామని... అన్ని కులాలు, మతాల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని అన్నారు.

22ఏ భూముల సమస్యలపై హైలెవల్ కమిటీ!

మొదటిపేజీ తరువాయి

ముగ్గురు ఉన్నతాధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను కమిటీ ఛైర్మన్‌గా నియమించారు. లా సెక్రటరీ పాపిరెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారు.22-ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అంశాలను కమిటీ సమగ్రంగా పరిశీలించనుంది. భూ యజమానులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు, వారి విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను రూపొందించనుంది.ఏళ్లుగా నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో వాటి క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీపై భూ యజమానుల్లో ఆశలు నెలకొన్నాయి. సమస్యలను వేగంగా పరిశీలించి పరిష్కారం చూపే దిశగా కమిటీ పనిచేయనుంది.
రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించగా, తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు

అమరావతి సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. తమ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలంటూ ఈ నెల 11వ తేదీనే నోటీసులు పంపినట్టు ఈడీ అధికారులు ఆయనకు నేడు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అయితే తనకు నోటీసులు అందలేదని ఈడీ అధికారులకు అంబటి తెలిపారు. దీంతో, విచారణకు తప్పనిసరిగా హాజరుకావాలంటూ ఆయనకు అధికారులు స్పష్టం చేశారు. పలు వివాదాస్పద అంశాలు, చట్టపరమైన కేసుల్లో వార్తల్లో నిలిచిన ఆయనకు, ఈడీ నేరుగా సమన్లు జారీ చేయడం ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.గతంలోనే అంబటి రాంబాబుపై పలు పోలీస్ కేసులు నమోదు కావడంతో పాటు, ఆయన సుమారు 18 రోజుల పాటు రిమాండ్‌లో కూడా ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే అభియోగంపై తిరుపతి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి విచారణకు రావాలని ఇటీవల నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. వీటికి తోడు ఇప్పుడు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వ్యవహారాల్లో ఈడీ అధికారులు నోటీసులు ఇవ్వడం గమనార్హం.మరోవైపు, అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు రావడంపై వైసీపీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే పోలీసులను, కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి తమ నేతలపై కుట్రపూరితంగా కేసులు బనాయిస్తోందని ఆరోపిస్తున్నారు.

ప్రతిపక్షమే ప్రభుత్వ టార్గెట్

మొదటిపేజీ తరువాయి

స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు కూడా హాజరయ్యారు. తదుపరి విచారణను కోర్టు అక్టోబర్ 30కి వాయిదా వేసింది.అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఫార్ములా ఈ రేసు హైదరాబాద్, తెలంగాణకు మంచి పేరు తీసుకొచ్చే కార్యక్రమమని చెప్పారున్న. ఎలక్ట్రిక్ వాహన రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నంలో భాగంగానే రేసును నిర్వహించామని తెలిపారు. పెట్టుబడులు తీసుకొచ్చే ప్రయత్నంపైనా విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ కేసులో ఇప్పటికే రెండుసార్లు కోర్టుకు హాజరయ్యానని, విచారణకు పూర్తిగా సహకరిస్తానని, ఎన్నిసార్లు పిలిచినా హాజరవుతానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్, బీఆర్ఎస్ నాయకత్వాన్ని ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ముందుకు ఎన్నికల మ్యానిఫెస్టోను, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొందన్నారు.'కేసీఆర్ కుటుంబం రూ.లక్ష కోట్లు కొల్లగొట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారు కానీ, ఆ రూ.లక్ష కోట్లలో రూ.వెయ్యి కోట్లు మాకు ఇవ్వండి.. మిగిలిన రూ.99 వేల కోట్లతో రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడంతో పాటు ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చండి' అని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు సంబంధించి ఆరోపణలకు ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ 67 ఎకరాల్లోనే ఉందని అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి చెప్పారని, గతంలో 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ అని చేసిన ఆరోపణల్లో మిగిలిన 933 ఎకరాలు ఎక్కడున్నాయో చెప్పాలని ప్రశ్నించారు. కేసీఆర్ ఎర్రవల్లిలో 1520 ఏండ్ల కిందట భూములు కొనుగోలు చేశారని, అప్పట్లో ఎకరం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఉండేదని తెలిపారు. రూ.లక్ష కోట్ల విలువైన ఆస్తులు కొల్లగొట్టారంటూ చేస్తున్న ఆరోపణలపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు.22ఏ నిషేధిత భూముల జాబితా పేరుతో జరుగుతున్న వ్యవహారంపై ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం ఇతర అంశాలను తెరపైకి తెస్తోందని విమర్శించారు. కేటీఆర్ న్యాయవాది కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. కేసులో కేటీఆర్ వ్యక్తిగత హాజరు తప్పనిసరి కాకపోయినా కోర్టు గౌరవంతో స్వయంగా ఆయన హాజరైనట్టు తెలిపారు. కాగా, కేసులో ఐదో నిందితుడిగా ఉన్న కంపెనీ ప్రతినిధులకు ఇప్పటివరకు సమన్లు అందలేదు. వారికి ఈ-మెయిల్ ద్వారా సమన్లు జారీ చేయాలని ప్రాసిక్యూషన్ పిటిషన్ దాఖలు చేసింది.

'ఓట్ల చోరీ, ప్రభుత్వం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ కూడా'

మొదటిపేజీ తరువాయి

ఆరోపించారు. 'మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్' అంటూ రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రతిపక్ష పార్టీని చీల్చి, ఆ తర్వాత దాని ఎన్నికల గుర్తును లాక్కునే విధంగా ఒకే తరహా పరిణామాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. 'ఓట్ల చోరీ, ప్రభుత్వం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ కూడా' అంటూ విమర్శలు చేశారు. అయితే ఎన్నికల సంఘం మాత్రం టీఎంసీలో రెండు వర్గాలు పార్టీపై హక్కు కోరుతున్న నేపథ్యంలోనే ఈ మధ్యంతర నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మమతా బెనర్జీ వర్గం, మరో వర్గం ఇకపై 'ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' పేరు, 'ఫ్లవర్స్ అండ్ గ్రాస్' గుర్తును ఉపయోగించకూడదని ఆదేశించింది. రెండు వర్గాలు కొత్త పేర్లు, గుర్తుల నుంచి తమకు కావాల్సిన వాటిని ఎంచుకోవాలని సూచించింది. ఈ నిర్ణయం తుది తీర్పు కాదని, వివాదంపై తుది నిర్ణయం తర్వాత తీసుకోనున్నట్లు ఈసీ స్పష్టం చేసింది. అక్టోబర్ 6న నందిగ్రామ్, రెజినగర్ అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలోనే ప్రస్తుత టీఎంసీ పేరు, గుర్తుపై తాత్కాలిక ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఇదే సమయంలో మమతా వర్గం ప్రత్యామ్నాయ పేరు, గుర్తు ఎంపికలను ఈసీకి పంపింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ఈసీ నిర్ణయాన్ని తప్పుబట్టారు. టీఎంసీని బలహీనపరిచే ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు. బీజేపీకి ఈసీ అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపణలు చేశారు. ఇవన్నీ కాంగ్రెస్ నేతల ఆరోపణలేనని, ఎన్నికల సంఘం మాత్రం తన మధ్యంతర ఉత్తర్వుల్లో రెండు వర్గాల హక్కులను సమానంగా ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

దానంపై అనర్హత వేటు

హైదరాబాద్ సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ మార్పు వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఆయనపై అనర్హత పిటిషన్లను తిరస్కరిస్తూ అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు తప్పుబట్టింది. దానం నాగేందర్ 2024 ఏప్రిల్ 23 నుంచే ఎమ్మెల్యేగా అనర్హుడిగా పరిగణించాలని స్పష్టం చేసింది. దానం నాగేందర్ 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నుంచి గెలిచారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో ఆయనపై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ నిబంధనలను ఆయన ఉల్లంఘించారని పిటిషనర్లు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించిన ఆధారాలను స్పీకర్‌కు సమర్పించినప్పటికీ.. సరైన ఆధారాలు లేవంటూ స్పీకర్ ట్రైబ్యునల్ 2026 మార్చి 11న పిటిషన్లను తిరస్కరించిందని పేర్కొన్నారు.స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం చీఫ్ జస్టిస్ ధర్మాసనం స్పీకర్ నిర్ణయంపై కీలక ఆదేశాలు జారీ చేసింది. కోర్టు తాజా తీర్పుతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయిన విషయాన్ని స్పీకర్, ఎన్నికల కమిషన్‌కు తెలియజేయాల్సి ఉంటుంది.దానం నాగేందర్ అనర్హతపై హైకోర్టు తీర్పును తొలుత సెప్టెంబర్ 16న వెలువరించాల్సి ఉండగా.. శుక్రవారానికి వాయిదా వేసిన విషయం తెలిసిందే.

ప్రతిభా కేంద్రాలుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు..

మొదటిపేజీ తరువాయి

అకడమిక్ ఎక్సలెన్స్‌పై దృష్టి సారించి, ప్రతిభావంతులను తయారు చేసే కేంద్రాలుగా మారాలి'' అని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తొలిసారిగా పత్రికా ప్రకటనల ద్వారా అభినందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటివరకు రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన వారిలో 27 మంది ఐఏఎస్‌లు, 20 మంది ఐపీఎస్‌లు, 13 మంది ఐఆర్ఎస్‌లు, నలుగురు ఐఎఫ్ఎస్‌లతో పాటు ఎందరో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని అధికారులు వివరించగా, మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.

కీలక నిర్ణయాలు ఇవే..

టెక్నాలజీలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో నైపుణ్య శిక్షణను తప్పనిసరి చేయాలని, అన్ని స్కూళ్లలో అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా 10 ఏపీఆర్ విద్యాసంస్థలను 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. ఇప్పటికే తాడికొండ, కొడిగినహళ్లి పాఠశాలలు ఈ జాబితాలో ఉన్నాయి.
కృష్ణా జిల్లా నిమ్మకూరులోని ఏపీఆర్ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరో 6 రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు కూడా సమావేశం ఆమోదముద్ర వేసింది.

సిబ్బంది సంక్షేమం, మౌలిక వసతులపై దృష్టి

సిబ్బంది సంక్షేమానికి సంబంధించి కూడా పలు ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. గెస్ట్ ఫ్యాకల్టీ గౌరవ వేతనాలను ఇతర సొసైటీలతో సమానంగా పెంచడంతో పాటు, పీఈటీలను పీడీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు అంగీకరించింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది నియామకాలకు స్టాఫింగ్ ప్యాట్రన్‌కు ఆమోదం తెలిపారు. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లలో శాశ్వత భవనాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, ఆటోమేటెడ్ స్మార్ట్ కిచెన్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. విద్యార్థుల వైద్య అత్యవసర పరిస్థితుల కోసం లక్ష రూపాయల వరకు ఖర్చు చేసే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోని భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రపంచస్థాయి క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే అవకాశాలను పరిశీలించాలని లోకేశ్ ఆదేశించారు.ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జే. శ్యామలరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ రంజిత్ బాషా, ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఏపీఆర్ఈఐఎస్ కార్యదర్శి కృష్ణమోహన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

22 వేల కోట్లు- 20 వేల జాబ్స్

మొదటిపేజీ తరువాయి

హార్డ్‌వేర్, పోర్టు ఆధారిత అభివృద్ధిపై ఫోకస్

ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు రెండు ప్రధాన లక్ష్యాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రాన్ని దేశంలోనే కీలకమైన హార్డ్‌వేర్ తయారీ కేంద్రంగా (హబ్) తీర్చిదిద్దడంతో పాటు, తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకుంటూ పోర్టు ఆధారిత పారిశ్రామిక వ్యవస్థను (ఎకో సిస్టమ్) నిర్మించాలని ఆదేశించారు. సెమీ కండక్టర్లు, చిప్ తయారీ, రోబోటిక్స్ వంటి ఆధునిక రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించాలని సూచించారు. కొప్పర్తి, తిరుపతి, లేపాక్షి ఎలక్ట్రానిక్స్ హబ్‌లలో పరిశోధన, డిజైన్, తయారీతో కూడిన పూర్తిస్థాయి ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ రంగాల్లో పెట్టుబడుల కోసం తైవాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు.

నైపుణ్యాభివృద్ధి, ఎగుమతులే లక్ష్యం

రాష్ట్రంలోని యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. 10వ తరగతి నుంచే నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకు స్కిల్ మ్యాపింగ్ నిర్వహించాలని సీఎం ఆదేశించారు. శ్రీసిటీ వంటి పారిశ్రామిక కేంద్రాల వల్ల తిరుపతి జిల్లా ఎగుమతుల ర్యాంకింగ్‌లో దేశంలోనే 10వ స్థానంలో, తూర్పుగోదావరి 12వ స్థానంలో నిలిచాయని, వీటిని టాప్-5కి తీసుకురావడమే లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు.

మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు 'వన్ ఫ్యామిలీవన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. వీటితో పాటు రేర్ ఎర్త్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. ఆమోదం పొందిన ప్రాజెక్టులను కేవలం ఆరు నెలల వ్యవధిలో ప్రారంభించేలా పర్యవేక్షించాలని అధికారులకు గడువు విధించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి. నారాయణ, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎస్ఐపీబీ ఆమోదం పొందిన 28 ప్రాజెక్టుల పూర్తి వివరాలు:

1.క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కడప జిల్లా రూ.950 కోట్ల పెట్టుబడి 90 ఉద్యోగాలు.
2.సాయి బయోఎనర్జీ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ లిమిటెడ్ నంద్యాల జిల్లా రూ.168.56 కోట్లు 600 ఉద్యోగాలు.
3.ఎం. వెంకటరావు ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (వీఎ= టెర్రావాంట్ జీఎ) శ్రీ సత్యసాయి జిల్లా రూ.3,078 కోట్లు 1,300 ఉద్యోగాలు.
4.రిజాల్వెన్ టూ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు రూ.980 కోట్లు 250 ఉద్యోగాలు.
5.ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ విశాఖపట్నం రూ.100 కోట్లు 2,400 ఉద్యోగాలు.
6.డెలాయిట్ విశాఖపట్నం రూ.43.75 కోట్లు 2,500 ఉద్యోగాలు.
7.ఫోటాన్‌కోర్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అమరావతి రూ.9 కోట్లు 45 ఉద్యోగాలు.
8.వెరిడాటా హెల్త్ ఇంక్. అమరావతి రూ.4.5 కోట్లు 50 ఉద్యోగాలు.
9.క్వాన్‌ఫ్లుయెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అమరావతి రూ.5 కోట్లు 30 ఉద్యోగాలు.
10. ట్రైక్వాంటా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అమరావతి రూ.35 కోట్లు 175 ఉద్యోగాలు.
11. క్వాంటమ్ కోడాన్ ప్రైవేట్ లిమిటెడ్ అమరావతి రూ.167 కోట్లు 126 ఉద్యోగాలు.
12. శ్రీష్టి క్వాంటమ్ ప్రైవేట్ లిమిటెడ్ అమరావతి రూ.100 కోట్లు 110 ఉద్యోగాలు.
13. ఆరోహక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ అమరావతి రూ.62 కోట్లు 300 ఉద్యోగాలు.
14. గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ మచిలీపట్నం రూ.8,000 కోట్లు 8,000 ఉద్యోగాలు (3,000 ప్రత్యక్ష; 5,000 పరోక్ష).
15. మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పల్నాడు రూ.3,000 కోట్లు 2,000 ఉద్యోగాలు.
16. క్యాటర్‌పిల్లర్ ఇంక్. శ్రీసిటీ, తిరుపతి రూ.150 కోట్లు 80 ఉద్యోగాలు.
17. ఎంఏఎఫ్ క్లాతింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కుప్పం, చిత్తూరు రూ.215 కోట్లు 2,560 ఉద్యోగాలు.
18. దాల్మియా సిమెంట్ కడప రూ.395.23 కోట్లు.
19. అగర్వాల్ ఫౌండ్రీస్ నెల్లూరు రూ.549 కోట్లు 245 ఉద్యోగాలు.
20. శ్రీ వైభవ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ నెల్లూరు రూ.222.63 కోట్లు 300 ఉద్యోగాలు.
21. శ్రీ వసుధ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనంతపురం రూ.254.06 కోట్లు 350 ఉద్యోగాలు.
22. రావోక్స్ అగ్రిటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చిత్తూరు రూ.1,388.14 కోట్లు 1,000 ఉద్యోగాలు.
23. కెల్లాగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ శ్రీ సిటీ, సత్యవేడు రూ.211.70 కోట్లు 30 ఉద్యోగాలు.
24. ఎపిటోమ్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ నెల్లూరు రూ.530.65 కోట్లు 238 ఉద్యోగాలు.
25. హిందుస్థాన్ కోకా-కోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ విజయనగరం, తిరుపతి రూ.1,127 కోట్లు 195 ఉద్యోగాలు.
26. గ్రాండ్ తిరుపతి హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తిరుపతి రూ.188.11 కోట్లు 851 ఉద్యోగాలు.
27. సదరన్ గ్లోబ్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ అమరావతి రూ.167 కోట్లు 600 ఉద్యోగాలు.
28. జేఎల్ అసోసియేట్స్ కడప రూ.53.25 కోట్లు 314 ఉద్యోగాలు.

దశాబ్దాల నిరీక్షణకు తెర.. విశాఖలో 28,445 కుటుంబాలకు ఇంటి పట్టాలు

సెప్టెంబర్ 19న పట్టాల పంపిణీ

11 మండలాల్లో భూముల క్రమబద్ధీకరణ
19.33 లక్షల చదరపు గజాల స్థలాలు
పట్టాతో కుటుంబాలకు ఆస్తి భద్రతన్న చంద్రబాబు
సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పంపిణీ

దశాబ్దాలుగా సొంత ఇంటిపై హక్కు కోసం ఎదురుచూస్తున్న వేలాది కుటుంబాలకు పట్టాలు అందించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సెప్టెంబర్ 19న విశాఖపట్నంలో జరిగే కార్యక్రమంలో 28,445

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888


కిటకిట లాడిన ఎం పీ డీ ఓ కార్యాలయం

మండలధ్యక్షుడు గజ్జెల రాఘవేంద్ర రెడ్డికి ఘనంగా వీడ్కోలు









ఆళ్లగడ్డ సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్
ఆళ్లగడ్డ లోని ఎమ్ పి డి ఓ కార్యాలయం ఈ రోజు మండలం లోని ప్రజలతో నిండిపోయింది చివరి మండల సర్వ సభ్య సమావేశం కావడంతో తమ మండల అధ్యక్షుడిని, ఎమ్ పి టీ సి లను, జడ్పీటీసీని సన్మానించుకోవడానికి మండలం లోని ప్రజలు తరలి వచ్చారు చివరి సర్వ సభ్య సమావేశం మండలధక్షుడు గజ్జెల రాఘవేంద్రారెడ్డి అధ్యక్షతన ప్రారంభమైంది ఎమ్ పి డి ఓ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మండలదక్షుడు గజ్జెల రాఘవేంద్రారెడ్డిని, ఎమ్ పి టీ సి లను జడ్పీటీసీనీ అధికారులు ఘనంగా సన్మానించారు.అనంతరం స్థానిక వైసీపీ నాయకులు దామోదర్ రెడ్డి, యాదవాడ. నరసింహ రెడ్డి, ఓబుళం పల్లె లింగారెడ్డి, పడకండ్ల లింగారెడ్డి, పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గజ్జల రాఘవేంద్రారెడ్డి అభిమానులు, మండల ప్రజలు పుల మాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు వారి ఎమ్ పి టీ సి లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్ పి డి ఓ నర్జహాన్ బేగం మాట్లాడుతూ ఆళ్లగడ్డ తాలూకా మండలధక్షడు గజ్జెల రాఘవేంద్ర రెడ్డి ఈ 5సంవత్సరాల కాలంలో ఆళ్లగడ్డ మండలానికి, మండల ప్రజలకు ఎంతో సేవ చేశాడని ఆళ్లగడ్డ మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశాడని,కొనియాడారు ఉప మండలదృక్షుడు నాసారి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన నిధులు ఎక్కడా పక్కదారి పట్టకుండా ప్రతి రూపాయ ఆళ్లగడ్డ మండలం అభివృద్ధి కి ఖర్చుపెట్టాడని. అవినీతి మచ్చ లేని నాయకుడు గజ్జెల రాఘవేంద్ర రెడ్డి అని. మండలం లోని అన్ని వర్గాల ప్రజల అభిమానం చూరగొన్న నాయకుడు అని ఆళ్లగడ్డ మండలం అభివృద్ధి కి ఎంతో కృషి చేశాడని, నిరంతరం ఆళ్లగడ్డ మండల ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం తపన పడే వాడని. గజ్జెల రాఘవేంద్రరెడ్డి సేవలను కొనియాడారు.అనంతరం మండలదృక్షుడు గజ్జెల రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ తనకు ఆళ్లగడ్డ మండలధక్షుడిగా అవకాశం ఇచ్చిన మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రీజెంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ 5 సంవత్సరాలు ఆళ్లగడ్డ మండల అభివృద్ధి లో తనకు సహకరించిన ఎమ్ పి డి ఓ కు, మండల అధికారులకు, మండల ప్రజలకు, కృతజ్ఞతలు తెలిపారు.

అంతర్వేది పవిత్రోత్సవాలకు అహోబిలం లో ప్రత్యేక పూజలు





ఆళ్లగడ్డ సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్
తూర్పుగోదావరి జిల్లాలోని శ్రీ అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి వారి పవిత్రోత్సవాలకు వినియోగించే పవిత్ర మాలలను ఆళ్లగడ్డ తాలూకా అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అంతర్వేది తీసుకువెళ్లారు.
శ్రీ అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి పవిత్రోత్సవాలు పవిత్ర మాలలకు గత కొన్ని సంవత్సరాల నుండి శ్రీ రంగారావు గోష్టి సభ్యుల తరపున పవిత్రమాలను శ్రీ అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి పాదాల చెంత ఉంచి ఆ పవిత్రమాలను అంతర్వేది అర్చకులకు అందజేయడంఆనవాయితీగా జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో అహోబిలం దేవస్థానం ముద్రకర్త, ప్రధాన అర్చకులు శ్రీ కిడాంబి వేణుగోపాలచార్యులు, మనియర్ సౌమ్య నారాయణన్ స్వామి, మరియు అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నుండి అహోబిలం కు వచ్చిన ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎమ్ కె టీ ఎన్ వి ప్రసాద్ ఆలయ స్థాన చార్యులు,రామరంగాచార్యులు, ఆలయ ముఖ్య అర్చక పెద్దింటి రామా శేషాచార్యులు మరియు ఆలయ సిబ్బంది సి హెచ్ ప్రసాద్ కి పవిత్రమాలలను అందచేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ రంగారావు గోష్టి సభ్యులు శ్రీ ఏ డి డి.రవికాంత్ చౌదరి,ఉప్పల ప్రసాదు,అవ్వారు గౌరీనాథ్, ఎమ్ వీరచంద్ర సి .నరసయ్.సుబ్రహ్మణ్యం, లోకేష్, నరేంద్ర, త్రిలోక్ పాల్గొన్నారు.

అంబేద్కర్‌పై దాడి అంటే రాజ్యాంగంపై దాడే

హెచ్. వరప్రసాద్‌పై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలి: పట్నం రాజేశ్వరి



కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 18)
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై దాడి అంటే రాజ్యాంగంపై, భారతదేశంపై దాడి చేసినట్లేనని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. అంబేద్కర్, మహాత్మ జ్యోతిబా ఫూలే, సావిత్రిబాయి ఫూలేల ఆలోచనలు, ఆశయాలను అవమానించే చర్యలను ఖండిస్తూ కర్నూలు పాతబస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన ధర్నా నిర్వహించారు.
రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ఆధ్వర్యంలో, బీసీ నాయకుడు శేషఫణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ మహనీయులపై దాడులు, వారి ఆశయాలను కించపరిచే చర్యలు రాజ్యాంగ విలువలు, సమానత్వం, సామాజిక న్యాయం, మహిళల హక్కులను అవమానించడమేనని పేర్కొన్నారు.
తెల్లాపూర్‌లో జ్యోతిబా ఫూలే విగ్రహంపై దాడి జరిగిన ఘటనతో పాటు అంబేద్కర్‌పై దాడులు, సావిత్రిబాయి ఫూలేపై అవమానకరమైన పోస్టులు పెడుతున్న ఘటనలపై పాలకులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. హెచ్. వరప్రసాద్‌పై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. మహనీయుల చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను బహుజనులు సహించబోరని హెచ్చరించారు. భావప్రకటన స్వేచ్ఛకు రాజ్యాంగం కల్పించిన రక్షణను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు.
కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ వై. జయరాజ్, డాక్టర్ వి.వి. సుబ్రమణ్యం, రాజు ఎరుకల, భరత్ కుమార్ ఆచారి, కరుణాకర్, క్రాంతి కుమార్, రామశేషయ్య, మైనార్టీ నాయకులు ఎక్బాల్ భాష, సలీమ్, గుండాల నాయక్, న్యాయవాదులు నర్సింహులు, బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే మహిళా ఐక్య వేదిక కర్నూలు జిల్లా అధ్యక్షురాలు వగ్గ ఈరమ్మ, నంద్యాల జిల్లా అధ్యక్షురాలు కటికె భాను, ఆదోని డివిజన్ అధ్యక్షురాలు ఎలీశమ్మ, ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు హుస్సేన్ బీ, ఆకుతోట పద్మావతి, పాలెం రాధ తదితరులతో పాటు వివిధ మండలాల నాయకులు, కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిమజ్జన ఊరేగింపులో విషాదం

భక్తులపైకి దూసుకెళ్లిన ట్రాక్టర్

ఏడుగురికి గాయాలు

తొమ్మిదేళ్ల చిన్నారి వర్షిత మృతి



ధర్మవరం క్రైమ్, సెప్టెంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్ (:
వినాయక నిమజ్జన ఊరేగింపు విషాదంగా మారింది. ధర్మవరం పట్టణంలోని శివనగర్ బ్రహ్మంగారి గుడి వద్ద శుక్రవారం నిర్వహించిన ఊరేగింపులో ట్రాక్టర్ భక్తులపైకి దూసుకెళ్లడంతో ఏడుగురు గాయపడ్డారు. ఈ ఘటనలో తొమ్మిదేళ్ల చిన్నారి వర్షిత మృతి చెందడంతో విషాదం నెలకొంది.ఘటన సమాచారం అందుకున్న మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్‌బాబు వెంటనే ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి చేరుకున్నారు. క్షతగాత్రులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్య సేవలపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.
అనంతరం మృతిచెందిన చిన్నారి వర్షిత పార్థివదేహాన్ని సందర్శించి హరీష్‌బాబు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించి కష్టకాలంలో ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్‌యాదవ్‌తో ఫోన్‌లో చిన్నారి కుటుంబ సభ్యులతో మాట్లాడించారు. మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఘటనపై విచారం వ్యక్తం చేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని హరీష్‌బాబు అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు, సంబంధిత అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రమాదానికి కారణమైన వారిపై విచారణ జరిపి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు



తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. మృతిచెందిన చిన్నారి కుటుంబానికి సహాయ సహకారాలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, గాయపడిన వారికి వైద్యం అందేలా చూస్తామని హరీష్‌బాబు తెలిపారు.

గ్రీవెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ





ఆళ్లగడ్డ సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్ ఆళ్లగడ్డ పట్టణం లోని తన నివాసం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నిర్వహించారు.గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆళ్లగడ్డ తాలూకా ప్రజలు పలు సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది, ముఖ్యంగా, ఇల్లు, ఇంటి స్థలాలు, కావాలని, ,రోడ్లు మరియు పొలాల రస్తాల గురించి అర్జీ ఇవ్వడం జరిగిందని ఇవన్నీ కచ్చితంగా సంబంధిత అధికారులతో మాట్లాడి, త్వరలోనే చేస్తామని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.ప్రజలు ఇచ్చిన సమస్యలను ప్రతి ఒక్కటి సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని, ప్రజలందరికీ సమస్యలు లేకుండా చూసుకుంటామని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.

వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు అన్నదానం చేసిన సోమగౌడ్ జయరామ్ గౌడ్ శ్రీమతి గౌరీ జయరాం గౌడ్



ఆళ్లగడ్డ సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్ ఆళ్లగడ్డ పట్టణం లో వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు, ఘననాధుల వెంట వచ్చే ప్రజలకు దాదాపు ఐదు వేల మంది భక్తులకు రియల్టర్ సోమగౌడ్ జయరాం గౌడ్ వారి సతీమణి శ్రీమతి గౌరీ జయరాంగౌడ్ ఆధ్వర్యంలో భోజనం మరియు నీళ్ల పాకెట్స్ ఏర్పాటు చేశారు. సోమగౌడ్ జయరాం గౌడ్ దాదాపు పది సంవత్సరాలనుండి ప్రతి వినాయక నిమజ్జనం రోజు వినాయక నిమజ్జనం చూడటానికి పల్లెల నుండి వచ్చేభక్తులకు, ఘననాధుల వెంట వచ్చే భక్తులకు, పట్టణ ప్రజలకు దాదాపు 5 వేల మంది భక్తులకు భోజన సదుపాయం, నీళ్లు కల్పిస్తున్నారు జయరాం గౌడ్ కుటుంబం పూర్వం నుండి భక్తి గల కుటుంబం. సాయంత్రం 4 గు గంటలనుండి రాత్రి 11 గంటల వరకు వచ్చిన ప్రతి భక్తుడికి భోజనం ఏర్పాటు చేశారు. జయరాం గౌడ్ అన్నదానమే కాకుండా పేద క్రీడాకారులకు ఆర్థిక సహాయం చేశారు. అంతే కాకుండా తన దగ్గరికి ఎవరు ఆర్థిక సహాయం కోసం వచ్చినా లేదనకుండా తనకు వీలైనంత సహాయం చేసే మంచి గుణం జయరాం గౌడ్ ది గత 10 సంవత్సరాలనుండి ప్రతి వినాయక నిమజ్జనం రోజు అన్నదానం చేస్తున్న జయరాం గౌడ్ సేవా నిరతిని పట్టణ ప్రజలు కొనియాడారు.ఈ కార్యక్రమం లో జయరాం గౌడ్ వెంట శంకర్ గౌడ్, సురేష్ గౌడ్, బాలకృష్ణ గౌడ్, నారాయణ స్వామి గౌడ్,సుభాష్, తీయిబ, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి తరలివెళ్తున్న ఘననాధులు







ఆళ్లగడ్డ సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్ ఆళ్లగడ్డ పట్టణం లోని ఘననాధులు ఈ రోజు సాయంత్రం 4 గంటల నుండే నిమజ్జనానికి సిద్దమైనాయి. ఆళ్లగడ్డ డి యస్ పి శ్రీనివాసరావు పర్యవేక్షణ లో ఈ నిమజ్జనానికి50మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేశామని పట్టణ సి ఐ జి. నాగరాజారావు తెలిపారు. పట్టణ యస్ ఐ బి. చిన్న పీరయ్య ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. వేల మంది భక్తులు భక్తి శ్రద్ధలతో సంతోషం తో ఘననాధుల వెంట నడుస్తూ ఘనపతి బప్పా మోరియా అంటూ నినాదలు చేస్తూ పిల్లలు, యువకులు ఘననాధుల వెంట నృత్యాలు చేస్తూ బాణా సంచా పేలుస్తూ ఆనందోస్తావాల మధ్య ఘనంగా ఘన నాధులు నిమజ్జనానికి తరలివెళ్లారు.

శకునాలలో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం

ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు ప్రశాంతంగా ముగిసిన నిమజ్జన వేడుకలు



ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు జిల్లాఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలో ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయక చవితి వేడుకలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఐదో రోజు కావడంతో గ్రామంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాన్ని భక్తులు, గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు.
ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలతో వినాయకుడిని కొలిచిన గ్రామ ప్రజలు నిమజ్జన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలుకుతూ భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, భక్తుల సందడితో నిమజ్జన కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. హరికృష్ణ గౌడ్, మురళీధర్ రెడ్డి, సాకలి సీఎం, డాక్టర్ పుల్లయ్య, మంగలి తిరుమలేష్ తదితరులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కార్యక్రమం సజావుగా ముగియడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

రేణిగుంట రైల్వే స్టేషన్ లో వ్యక్తి హల్ చల్ ...



రేణిగుంట సెప్టెంబర్ :18(రిపబ్లిక్ న్యూస్)
రేణిగుంట రైల్వే స్టేషన్లో ఒక గుర్తు తెలియని వ్యక్తి హై టెన్షన్ వైర్ ను పట్టుకునేందుకు ప్రయత్నించడంతో తీవ్ర కలకలం రేగింది. ఒక్కసారిగా ప్రయాణికులు భయాందోళనకు గురి అయ్యారు.ఘటన ను సకాలంలో గుర్తించిన రైల్వే అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. సిఆర్పిఎఫ్, జి ఆర్ పి,పోలీసుల సహాయంతో అతని సురక్షితంగా కిందకు దించారు.ఈ సంఘటన వల్ల పలు రైళ్లు రాకపోకలు కొద్దిసేపు అంతరాయం కలిగింది.పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత రైల్వే అధికారులు రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు.

గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేస్తే చర్యలు

గుత్తి సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)



గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకుండా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని బేతాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె. ప్రవీణ్‌కుమార్ సూచించారు. శుక్రవారం గుత్తి పట్టణంలోని పలు ఆస్పత్రులు, స్కానింగ్ కేంద్రాల్లో రికార్డులను అధికారులు పరిశీలించారు.

బ్రహ్మారెడ్డి ప్రజా వైద్యశాల, మాతృశ్రీ హాస్పిటల్, శాంతిప్రియ హాస్పిటల్, శ్రీ దర్శన స్కానింగ్ సెంటర్‌తో పాటు అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాల్లో రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రుల యాజమాన్యాలు, సిబ్బందికి గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, ఆ వివరాలను వెల్లడించడం చట్టరీత్యా నేరమని అవగాహన కల్పించారు.ఆడపిల్ల, మగపిల్ల అనే తేడా లేకుండా ఇద్దరినీ సమానంగా చూడాలని డాక్టర్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. ఆడ శిశువుల పట్ల వివక్ష చూపకుండా సమాజంలో సమానత్వ భావన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణకు సంబంధించిన పరీక్షలు నిర్వహించడం లేదా లింగానికి సంబంధించిన సమాచారాన్ని అందించడం చట్టవిరుద్ధమని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో డిప్యూటీ డీహెచ్‌ఈఓ సి. వెంకటేష్, వైద్య సిబ్బంది, ఆయా ఆస్పత్రులు, స్కానింగ్ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

గుత్తి సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)



వర్షాభావ పరిస్థితులతో పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. గుత్తి మండల పరిధిలో వేరుశనగ తదితర పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరభద్రస్వామి, మండల కార్యదర్శి రాముదాసు, పట్టణ కార్యదర్శి రాజు యాదవ్, నియోజకవర్గ కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ రైతులు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసినప్పటికీ వర్షాభావ పరిస్థితులు, దిగుబడి తగ్గడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టంపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, నష్టపోయిన ప్రతి రైతును గుర్తించాలని కోరారు.పంట నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి ప్రతి రైతుకు ఎకరాకు రూ. 2 లక్షల వరకు తక్షణ పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు క్రాప్ లోన్లు అందించడంతోపాటు పంట నష్టపరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు రైతులకు అండగా నిలిచేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. నష్టపోయిన రైతులకు న్యాయం జరిగే వరకు సీపీఐ ఆధ్వర్యంలో వారి సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరభద్రస్వామి, నియోజకవర్గ కార్యదర్శి రమేష్‌బాబు, మండల కార్యదర్శి రాముదాసు, పట్టణ కార్యదర్శి రాజు యాదవ్, పట్టణ సహాయ కార్యదర్శి నజీర్, మండల సహాయ కార్యదర్శులు వెంకటరాముడు, నరసింహయ్య, మధు, సీనియర్ నాయకులు షఫీ, రామకృష్ణ, టీఎం భాష, బెస్త శివకుమార్, మహిళా నాయకురాలు నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.ద

బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

కోనేరు స్వచ్ఛంద సంస్థ ఏరియా కోఆర్డినేటర్ మునిస్వామి





ఓర్వకల్ (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 18)

బాల్య వివాహాలకు ప్రోత్సహించవద్దని హెచ్ఎం రామచంద్రారెడ్డి అన్నారు ఓర్వకల్ మండలం ఓర్వకల్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ కేంద్రంలో కోనేరు స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాల బాలికలకు ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాలు లేని భారతదేశపు కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు 21 సంవత్సరాల లోపు మగ పిల్లలకు వివాహం చేయడం చట్టరిత నేరము అలా ఎవరైనా చేస్తే రెండు సంవత్సరాలు జైలు శిక్ష తోపాటు లక్ష రూపాయల జరిమానము విధించబడును ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సమాచారం అందజేయాలని విద్యార్థులకు సూచించారు పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం గ్రామంలో ఎక్కడ కూడా బాల్యవివాహాలు జరగకుండా వాటిని అర కడతామని ప్రతిజ్ఞ చేశారు, అలాగే విద్యార్థులు చదువు పైనే ఏకాగ్రత పెంచాలి విద్యారంగంలో క్రీడాకార రంగంలో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని నేటి బాలలే రేపటి పౌరులు అని ఈ కార్యక్రమంలో సూచించారు ఈ కార్యక్రమంలో కోనేరు స్వచ్ఛంద సంస్థ ఏరియా కోఆర్డినేటర్ ఎం మునిస్వామి ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

రాబోయే ఎన్నికలే లక్ష్యంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కసరత్తు

మాధవి నగర్ క్యాంపు కార్యాలయంలో ముఖ్య నాయకులతో ఎన్నికల వ్యూహంపై విస్తృత చర్చ



కల్లూరు ప్రతినిధి,
సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్):

రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పాణ్యం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కసరత్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా మాధవి నగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో గౌరు వెంకటరెడ్డితో కలిసి కల్లూరు మండలంతో పాటు పాణ్యం నియోజకవర్గానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తల సమన్వయం, ప్రజలకు మరింత చేరువ కావడం, రాబోయే ఎన్నికలకు ముందస్తు కార్యాచరణ వంటి అంశాలపై నాయకులతో చర్చించినట్లు తెలిపారు. అలాగే కల్లూరు మండలంతో పాటు నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులను నాయకులను అడిగి తెలుసుకున్నారు.

పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సూచించినట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, నాయకులుకార్యకర్తల మధ్య సమన్వయం, ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై అభిప్రాయాలను పంచుకున్నారు.

ఈ సమావేశంలో కల్లూరు మండలంతో పాటు పాణ్యం నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి రెండు ప్రాంతాల్లో ఏర్పాట్లు

కేసీ కెనాల్, హంద్రీనీవాలో ప్రత్యేక ఏర్పాట్లు.. పరిశీలించిన మంత్రి టీజీ భరత్



కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 18)

కర్నూలు నగరంలో గణేష్ నిమజ్జనోత్సవాన్ని సజావుగా నిర్వహించేందుకు కేసీ కెనాల్‌లోని వినాయక ఘాట్‌తో పాటు నన్నూరు టోల్‌గేట్ వద్ద హంద్రీనీవాలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు.మంత్రి టీజీ భరత్ రెండు నిమజ్జన ప్రాంతాలను పరిశీలించారు. గణేష్ మహోత్సవ కేంద్ర సమితి సభ్యుల విజ్ఞప్తి మేరకు వినాయక ఘాట్ వద్ద కేసీ కెనాల్‌లోనే నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సుంకేసుల బ్యారేజ్‌లో నీటి లభ్యత లేకపోవడంతో కేసీ కెనాల్‌కు నీరు వచ్చే అవకాశం లేని నేపథ్యంలో, ఘాట్ వద్ద ఇరువైపులా గోడలు నిర్మించి ట్యాంక్ తరహాలో నీటిని నిల్వ చేస్తున్నట్లు వివరించారు.పంప్‌హౌస్ నుంచి ప్రతిరోజూ వెలువడే సుమారు 20 లక్షల లీటర్ల వాష్ వాటర్‌ను వినాయక ఘాట్ వద్ద నిల్వ చేసి భక్తులు సంప్రదాయబద్ధంగా గణేష్ నిమజ్జనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.అదేవిధంగా పెద్ద విగ్రహాల నిమజ్జనానికి నన్నూరు టోల్‌గేట్ వద్ద హంద్రీనీవాలో నీటి ప్రవాహం అనుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే హంద్రీనీవాలో 350కు పైగా గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు అధికారులు వెల్లడించారని తెలిపారు.భక్తులు తమకు అనుకూలమైన ప్రాంతంలో గణేష్ నిమజ్జనం చేసుకోవచ్చని మంత్రి స్పష్టం చేశారు. ఇరిగేషన్, కర్నూలు



నగరపాలక సంస్థ అధికారులు సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.భక్తులకు సహకారం అందించేందుకు గాయత్రి గోసేవ సమితి ప్రతినిధులు ముందుకు వచ్చినట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిలో గణేష్ నిమజ్జనోత్సవం.. భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

కాలినడకన శోభాయాత్ర మార్గం పరిశీలన.. ఎల్లెల్సీ కెనాల్ నిమజ్జన ఘాట్ వద్ద భద్రతపై ప్రత్యేక దృష్టి



కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 18)

ఆదోని పట్టణంలో నిర్వహించిన గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిమజ్జన శోభాయాత్ర మార్గంలో కాలినడకన పర్యటించి పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను స్వయంగా సమీక్షించారు.

ముందుగా ఆదోని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్‌ను ఎస్పీ పరిశీలించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, నిమజ్జన శోభాయాత్ర సాగే మార్గాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తూ బందోబస్తు పరిస్థితిని సమీక్షించారు.



అనంతరం నిమజ్జన శోభాయాత్ర మార్గంలో కాలినడకన పర్యటించిన ఎస్పీ.. భద్రతా ఏర్పాట్లు, పోలీసు సిబ్బంది విధులు, ట్రాఫిక్ నియంత్రణను పరిశీలించారు. ఆదోని సమీపంలోని చిన్న హరివానం వద్ద ఎల్లెల్సీ కెనాల్ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన ఘాట్‌ను కూడా సందర్శించి అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.

నిమజ్జన ఘాట్ వద్ద విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి ఎస్పీ పలు కీలక సూచనలు చేశారు. విగ్రహాల నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ప్రమాదాలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు పటిష్టమైన భద్రతా చర్యలు కొనసాగించాలని సూచించారు.



శోభాయాత్ర మార్గాల్లో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణను పక్కాగా అమలు చేయాలని, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో సజావుగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

గణేష్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఉపేంద్రబాబు, సీఐలు మధుసూధన్‌రావు, కేశవరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నల్లప్ప, ఈస్పీ ఎస్సై మహేష్‌కుమార్, స్పెషల్ పార్టీలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

యువత భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం భరోసా

ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై విద్యార్థులతో ఎంపీ బస్తిపాటి నాగరాజు ముఖాముఖి



కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 18)

యువత భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం బలమైన భరోసా కల్పిస్తోందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. నగరంలోని బీ క్యాంపులోని సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన 'యువత భవితకు భరోసా' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో ఎంపీ ముఖాముఖి నిర్వహించి, నిరుద్యోగ యువతకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వివరించారు. ప్రభుత్వం ప్రకటిస్తున్న ఉద్యోగ నియామకాలు, జాబ్ క్యాలెండర్ ద్వారా వివిధ శాఖల్లో ఖాళీ పోస్టుల భర్తీకి తీసుకుంటున్న చర్యలను విద్యార్థులకు వివరించారు.

అనంతరం ఎంపీ నాగరాజు మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీల మేరకు నిరుద్యోగుల కలలను సాకారం చేసే దిశగా ఉద్యోగ నియామకాలు చేపడుతోందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు జాబ్ క్యాలెండర్ ద్వారా నోటిఫికేషన్లు జారీ చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ పేర్కొన్నారు. విద్యార్థులు, యువత తమ భవిష్యత్తు కోసం కష్టపడి మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని, యువతకు మద్దతుగా నిలిచే ప్రభుత్వ కార్యక్రమాలకు అండగా ఉండాలని కోరారు.

కాగా, కళాశాలలో నెలకొన్న పలు సమస్యలను ప్రిన్సిపాల్ నాగరాజా శెట్టి ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల





పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎంపీ, కళాశాల అభివృద్ధి కోసం తన ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు కేటాయిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజా శెట్టి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు ప్రభుత్వ బాలికల పాఠశాలలో

చైల్డ్ హెల్ప్ లైన్-1098పై అవగాహన సదస్సు

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 18)

కర్నూలు నగరంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, బి-క్యాంపు నందు విద్యార్థినులకు చైల్డ్ హెల్ప్ లైన్-1098 సేవలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్-1098 ప్రాజెక్టు కోఆర్డినేటర్ డి. సుంకన్న మాట్లాడుతూ బాలల రక్షణ, సంరక్షణ మరియు హక్కుల పరిరక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్-1098 నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలిపారు. బాల్య వివాహాలు, బాల కార్మికత్వం, బాలలపై హింస, వేధింపులు, నిర్లక్ష్యం, బాలల అక్రమ రవాణా తదితర సమస్యలు ఎదురైనప్పుడు లేదా ఏదైనా బాలబాలికలు ఆపదలో ఉన్నప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ -1098కు సమాచారం అందించాలనీ తెలిపారు.

అలాగే విద్యార్థినులు తమకు ఎదురయ్యే సమస్యలను భయపడకుండా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని, పిల్లల భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన





వివరించారు. చైల్డ్ హెల్ప్ లైన్-1098 ద్వారా అవసరమైన సందర్భాల్లో సంబంధిత శాఖల సమన్వయంతో బాలలకు రక్షణ, సంరక్షణ మరియు అవసరమైన సహాయాన్ని అందించే చర్యలు చేపడతామని తెలిపారు. డీసీపీయూ యూనిట్ సోషల్ వర్కర్ నరసింహులు మాట్లాడుతూ బాలల హక్కులు, బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు మరియు బాలలపై జరిగే వివిధ రకాల హింసను గుర్తించే విధానాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బాలల సమస్యలను గుర్తించినప్పుడు వాటిని దాచిపెట్టకుండా వెంటనే సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్ లైన్-1098కు తెలియజేయాలని సూచించారు.విద్యార్థినులకు చైల్డ్ హెల్ప్ లైన్-1098 సేవలు, బాలల హక్కులు మరియు బాలల రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపద్యాయురాలు శ్రీమతి మేరీ సునీతా, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

పల్లె కుటుంబానికి ప్రజల నీరాజనం

ఆదరాభిమానాలకు ఎన్నటికీ రుణపడి ఉంటాం

మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి,

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



శ్రీ సత్యసాయి ప్రతినిధి, సెప్టెంబరు 18, (రిపబ్లిక్ న్యూస్): పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు పల్లె కుటుంబానికి ఇచ్చిన గౌరవం, అభిమానం మరెవరికీ ఇవ్వలేదని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి అన్నారు. తన జన్మదినం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పలుచోట్ల అడుగడుగునా ఘన స్వాగతం పలికారు.

శ్వాస ఉన్నంత వరకు పుట్టపర్తి ప్రజలకు సేవ చేస్తాం

ఈ సందర్భంగా పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు చూపిన ఆదరాభిమానాలకు ఎన్నటికీ రుణం తీర్చుకోలేమన్నారు. పల్లె కుటుంబం తరఫున శిరస్సు వంచి నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనాలు చేస్తున్నానని భావోద్వేగంతో పేర్కొన్నారు. సత్యసాయిబాబా ఆశీస్సులతో తమ శ్వాస ఉన్నంత వరకు పుట్టపర్తి ప్రజలకు సేవ చేస్తామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి, స్థానికంగా ఉపాధి అవకాశాల కల్పన, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, సాగునీటి వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. పెడబల్లి ప్రాంతంలో త్వరలో 20 ఎకరాల్లో జీన్స్ పరిశ్రమ ఏర్పాటు చేయనున్నామని, దీని ద్వారా సుమారు 650 మంది మహిళలకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

కృష్ణా జలాలను అందుబాటులోకి తీసుకువస్తాం

పుట్టపర్తి చిత్రావతి నది, రెడ్డికుంటకు హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రెండేళ్లలో నియోజకవర్గంలోని 193 చెరువులు, రెండు రిజర్వాయర్లను పూర్తి చేసి కృష్ణా జలాలను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీకి రూ.136 కోట్లతో శాశ్వత తాగునీటి వసతి కల్పించనున్నట్లు పల్లె రఘునాథ్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో రూ.34 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు చేపట్టనున్నామని చెప్పారు. పుట్టపర్తిని అత్యంత సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. ప్రజల నమ్మకం, అభిమానం తమపై మరింత బాధ్యతను పెంచిందని, వారి ఆశయాలకు అనుగుణంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డితో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజలు, టీడీపీ శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.





మేయర్ సీటు బలిజలకే ఇవ్వాలి

మహిళా జనరల్ అయినా.. బలిజ మహిళకే

రాష్ట్ర బలిజ కాపు నాయకుడు అరిగెల మనోహర్ డిమాండ్



విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్): అనంతపురం మేయర్ పదవి చుట్టూ చర్చ జరుగుతోంది. ఈసారి మేయర్ అభ్యర్థిగా బలిజ సామాజికవర్గానికి అవకాశం కల్పించాలని రాష్ట్ర బలిజ కాపు నాయకుడు, మన అధ్యక్షుడు అరిగెల మనోహర్ డిమాండ్ చేశారు. శుక్రవారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.అనంతపురం నగరం అభివృద్ధి చెందడంలో బలిజల పాత్ర కీలకమని అరిగెల మనోహర్ పేర్కొన్నారు. నగరంలో గణనీయమైన జనాభా ఉన్నప్పటికీ రాజకీయ పదవుల్లో మాత్రం తగిన ప్రాతినిధ్యం లభించడం లేదని, ముఖ్యంగా రాయలసీమలో బలిజ కాపులు దశాబ్దాలుగా రాజకీయంగా వెనుకబడుతున్నారని పేర్కొన్నారు.ప్రతి ఎన్నికల్లోనూ బలిజలకు అన్ని పార్టీలు, ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. 4050 ఏళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని, ఇకనైనా జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.బలిజ కాపులు బలంగా ఉన్న ప్రాంతాల్లో మేయర్, చైర్మన్ పదవులను ఆ సామాజికవర్గానికి కేటాయించాలని కోరారు. అనంతపురం మేయర్ పదవి ఈసారి మహిళా జనరల్ అయినా.. బలిజ మహిళకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఇతర రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బలిజ కాపులకు ఈసారి రాజకీయంగా ప్రముఖ ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని అరిగెల మనోహర్ అన్నారు. తమ డిమాండ్‌కు రాజకీయ పార్టీలు స్పందించకపోతే బలిజ యువత, నాయకులు స్వతంత్ర ఆహ్వార్థులుగా ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తమ రాజకీయ బలాన్ని ఎన్నికల ద్వారా నిరూపించుకోవాలని ఆయన సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదుల స్వీకరణ

.పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే సమీక్ష



ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 18 (ప్రజా రిపబ్లిక్ న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఫిర్యాదును పరిశీలించి సత్వర పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎమ్మిగనూరులోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తాగునీటి సమస్యలు, భూ సమస్యలు, సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు, పింఛన్ నమోదు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని పరిశీలించిన ఎమ్మెల్యే.. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధత, నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు, మైటీడీపి యాప్ వినియోగం తదితర అంశాలపై చర్చించారు. పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.



ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, మండలపట్టణ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు.. ప్రతిభ కనబరిచిన 11 మందికి బహుమతులు




గుత్తి సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్) శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సాయి క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించారు. శ్రీ సాయి క్యాంపస్ సీఈవో శ్రీరాములు, శ్రీ సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు రెడ్డి, పీఆర్‌ఆర్ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.జన్మదిన వేడుకలను పురస్కరించుకుని డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి జీవిత చరిత్ర, విద్యారంగానికి ఆయన చేసిన సేవలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీరాములు, డాక్టర్ వెంకటేశ్వర్లు రెడ్డి, డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో విద్యా వ్యవస్థలో అనేక మార్పులకు కృషి చేసి, విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో పల్లె రఘునాథ్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. విద్యార్థులకు విద్యతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఆయన చేసిన కృషి గురించి వివరించారు. సమాజ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందించిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు.

అనంతరం పల్లె రఘునాథ్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గుత్తి మండలం కొత్తూరులోని ఆశ్రమంలో బియ్యం ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ ప్రమాద బీమా భరోసా -.. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి





ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 18 (ప్రజా రిపబ్లిక్ న్యూస్): అనారోగ్యం, వైద్య చికిత్సలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మిగనూరులోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు రూ.18,76,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో సుమారు 425 మంది బాధితులకు రూ.3.27 కోట్ల మేర సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వైద్య చికిత్సల కోసం భారీగా ఖర్చు చేయాల్సి వచ్చిన కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో తోడ్పాటుగా ఉంటుందని పేర్కొన్నారు.

ప్రమాదంలో మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షలుటీడీపీ కార్యకర్తగా పనిచేసిన కమ్మరి వీరన్న ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన భార్య కమ్మరి వీరమ్మకు రూ.5 లక్షల పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా క్లెయిమ్ మొత్తం బ్యాంకు ఖాతాలో జమ అయినట్లు తెలిపే లేఖను ఎమ్మెల్యే అందజేశారు.

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రమాదాల్లో మృతి చెందిన 12 మంది టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.60 లక్షలు వారి నామినీల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను, వారి కుటుంబాలను టీడీపీ ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

పేదలు, కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ పార్లమెంట్ నాయకులు, మండలపట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ప్రత్యేక చొరవ

మాధవి నగర్ క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక





కల్లూరు ప్రతినిధి, సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్) మాధవి నగర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి,టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకట రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారు స్వయంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడారు.ప్రజల సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి తెలిపారు.

శకునాల గ్రామంలో ఈడిగ ఆత్మీయ సమావేశం

ఈడిగ కులాల సమస్యలపై గళమెత్తిన నాయకులు

టీఎఫ్‌టీలు 30 రోజుల్లో టీసీఎస్‌లు 60 రోజుల్లో ఇవ్వాలని డిమాండ్







ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)

కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలో ఈడిగ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి కంబాలపాడు ఈడిగ కృష్ణమూర్తి, కంబాలపాడు ఈడిగ ప్రభాకర్, పత్తికొండ శాసనసభ్యులు కంబాలపాడు ఈడిగ శ్యాంబాబు, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే రామగౌని ఈడిగ జితేంద్ర ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.

సమావేశంలో ఈడిగ కులస్తులు, గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. టీఎఫ్‌టీ లైసెన్సుల ప్రక్రియను వేగవంతం చేసి 30 రోజుల్లోగా టీఎఫ్‌టీలు, 60 రోజుల్లోగా టీసీఎస్‌లు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైన్‌షాపులు, బార్లలో గీత కులాలకు చెందిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.

వాగులు, వంకలు, కొండ ప్రాంతాల్లో ఈత, తాటి, ఖర్జూరం మొక్కలను ప్రభుత్వం ఉచితంగా అందించి గీత కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాయలసీమ ప్రాంతంలో 12 లక్షలకు పైగా ఈడిగ జనాభా ఉన్నందున రాబోయే సాధారణ ఎన్నికల్లో గీత కులాలకు మూడు ఎమ్మెల్యే స్థానాలు, రెండు ఎంపీ స్థానాలు కేటాయించాలని నాయకులు కోరారు.స్వర్ణ గ్రామంలో ఉన్నతాధికారులతో మాట్లాడి టీఎఫ్‌టీ లైసెన్స్ ఉన్న వారికి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే ప్రక్రియను పూర్తి చేసినట్లు నాయకులు తెలిపారు. ఈడిగ కులస్తులు, గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో గ్రామ సంఘం పెద్దలు వెంకట రమణ, హరి, మేకలవేణుగోపాల్, గండ్లూరి నాగభూషణ్, సూరిబాబు, నారాయణస్వామి, శ్రీరాములు, ప్రసాదు మరియు ఈడిగ కులస్తులు పెద్దలు అందరూ పాల్గొనడం జరిగింది

స్థానిక ఎన్నికల్లోవైసిపీ సత్తా చాటాలి

ఎర్రకోట రాజీవ్ రెడ్డి





ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 18 (ప్రజారిపబ్లిక్ న్యూస్)రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ సత్తా చాటేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఆ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మండల స్థాయి కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామం, పంచాయతీ, వార్డు, బూత్‌లో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలపై పార్టీ చేస్తున్న పోరాటాన్ని వివరించాలన్నారు. స్థానిక ఎన్నికలను 2029 సార్వత్రిక ఎన్నికలకు పునాదిగా తీసుకుని సమన్వయంతో పనిచేయాలని కోరారు.కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. సమావేశంలో పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

షార్ట్ సర్క్యూట్ తో పూరిళ్లు దగ్ధం- రోడ్డునపడ్డ కుటుంబం,

రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆర్థిక సాయం.









రైల్వే కోడూరు సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్.

మండల కేంద్రం చిట్వేలి టౌన్ లో సింగనమల వీధిలో రాత్రి సంభవించిన షార్ట్ సర్క్యూట్ వల్ల పూరిలు పూర్తిగా దగ్ధమైనది,ఈ అగ్ని ప్రమాదం వల్ల ఒక నిరుపేద కుటుంబం రోడ్డున పడింది,విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల చెలరేగిన మంటలు కారణంగా టంగుటూరి మస్తాన్, టంగుటూరి భారతి దంపతుల పూరిగుడిశా పూర్తిగా దగ్ధమైనది కష్టపడి కూడబెట్టుకున్న సర్వం బూడిద పాలు కావడం వల్ల స్థానికులు ఆవేదన చెందారు, తినడానికి తిండి ఉండడానికి నీడ లేక దిక్కుతోచని స్థితిలో ఆ దంపతుల ఆవేదన వర్ణనాతీతంగా మారింది, ఈ వార్త తెలియగానే ప్రజా ప్రతినిధులు దాతలు స్పందించి బాదితులకు అండగా నిలిచారు,ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధి ముక్కా వరలక్ష్మి స్వయంగా ఘటన స్థలానికి చేరుకొని ఆపదలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించి కష్టం వచ్చిన సమయంలో ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకూడదని ధైర్యం చెప్పి ఫౌండేషన్ తరపున 50 వేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ కష్టకాలంలో ఫౌండేషన్ అందజేసిన సాయం కొన్నంత ఊరట ఇచ్చిందని బాదితులు అన్నారు, అలాగే రైల్వే కోడూరు జనసేన శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ తరపున పూర్తి నష్టపరిహారం అందేలా చూస్తానని త్వరలోనే పక్కా ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు పేదలు నిరుపేదలు ఆపదలో ఉన్న సమయంలో నేనున్నానంటూ అండగా నిలవడం నిజమైన మానవత్వానికి నిదర్శనమని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు,

ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగిసిన మెగా జాబ్ మేళా.



రైల్వే కోడూరు సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్.

రైల్వే కోడూరు రాఘవరాజుపురంలోని టీడీపీ కార్యాలయంలో ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాంక్ జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది,1900కి పైగా ఉద్యోగ అవకాశాలతో 14 కి పైగా బ్యాంకింగ్ సంస్థలు నిర్వహించిన ఈ జాబ్ మేళాకు యువత అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకున్నారు,

ఈ కార్యక్రమం రైల్వే కోడూరు టీడీపి పార్టీ ఇంచార్జ్,కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి శ్రీమతి ముక్కా వరలక్ష్మి, అయన తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి, నిర్వహించి,అభ్యర్థులతో మమేకమై, వారికి శుభాకాంక్షలు తెలిపారు.

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా వారి ప్రతిభకు సరైన వేదికను అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ జాబ్ మేళా అనేకమంది యువతకు కొత్త ఆశలు, కొత్త అవకాశాలకు నాంది పలికిందన్నారు, ఉద్యోగం కోసం ఎదురుచూసే యువతకు అవకాశం,ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునే యువతకు ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్యాంకు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



వినాయకా...సెలవికా...!

- పోటా పోటీగా లడ్డూ వేలం పాటలు
- శ్రీనగరంలో అత్యధికంగా రూ. 51, 500 పలికిన లడ్డు ధర
- దేవస్థానం కాలనీలో మహిళలు చిన్నారులు నృత్య ప్రదర్శనలు



మహానంది, సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)

మహానంది దేవస్థానం కాలనీతో పాటు ఈశ్వర్ నగర్, పార్వతీపురం కాలనీల్లో నెలకొల్పిన వినాయక విగ్రహ నిమజ్జనం వేడుకలు శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగాయి. మహానంది గ్రామంతో పాటు మండల కేంద్రమైన తిమ్మాపురం, అబ్బీపురం, శ్రీనగరం గ్రామాల్లో వినాయక నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవస్థానం కాలనీలో మహిళలు, చిన్నారులు విగ్రహాల వద్ద చేసిన నృత్య ప్రదర్శనలు స్థానికుల్లో జోష్ నింపాయి. మహానంది దేవస్థానం కాలనీలో మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీనగరం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఉన్న లడ్డూను మండలం లోనే అత్యధికంగా రూ. 51, 000 లతో గ్రామానికి చెందిన నడిపి హుస్సేన్ దక్కించుకున్నారు. వీ. తిమ్మాపురంలో వినాయక విగ్రహాల వద్ద లడ్డూల వేలం పాటలు పోటాపోటీగా జరిగాయి. చావిడి వద్ద లడ్డూ రూ.45 వేలు (చంద్రశేఖర్), బాల గణేష్ రూ.48 వేలు (డి.ప్రసాద్), బ్యాంకు బజార్ వద్ద రూ.31 వేలు (పి.చంద్ర), పెద్దమ్మ దగ్గర రూ.27,100 (వాసదేవుడు), బస్టాండ్‌లో రూ.23,500 (మధు), తెలుగుపేట రూ.28 వేలు (వెంకట లక్ష్మమ్మ), పర్యావరణ వినాయకుడి వద్ద లడ్డును సిద్ధార్థ రెడ్డి రూ.30 వేలు, అబ్బీపురం బోయ స్వామి రూ. 26,500కు దక్కించుకున్నారు. మహానంది దేవస్థానం కాలనీలో కృష్ణారెడ్డి రూ. 10, 300, పార్వతీపురంలో చిన్నారులు ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ఉన్న లడ్డును మహేష్ రెడ్డి రూ. 10, 200 తో దక్కించుకున్నారు. వినాయక స్వామి విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన లడ్డూలను దక్కించుకున్న బంధుమిత్రులకు పంచడంతో పాటు పొలాల్లో చల్లితే పంట దిగుబడులు బాగా వస్తాయి అని నమ్మకం. మహానంది, తిమ్మాపురం, శ్రీనగరం గ్రామాల్లో నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. సాయంత్రం నుంచి కమిటీ నిర్వాహకులకు సూచనలు చేస్తూ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ఎస్సై రామ్మోహన్ రెడ్డి కృషి చేశారు. మండల కేంద్రమైన తిమ్మాపురంలో నిమజ్జనం సందర్భంగా సాయంత్రం నుంచి రాత్రి వరకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. రాత్రి 9:30 గంటల సమయంలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.






వైభవంగా ముగిసిన కలెక్టరేట్ లో పరిపాలన గణపతి ఉత్సవాలు.

..నంద్యాల జిల్లా ప్రగతి, ప్రజల సంక్షేమం కోసం పరిపాలన గణపతికి ప్రత్యేక పూజలు చేసిన జిల్లా కలెక్టర్.

..ఉత్సాహంగా డమ్ము కొట్టి పరిపాలన వినాయక నిమజ్జన కార్యక్రమ-శీను ప్రారంభించిన జిల్లా కలెక్టర్.

..ప్రజలకు, అధికారులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్.





నంద్యాల, సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)

జిల్లా పరిపాలనా భవనం (కలెక్టరేట్) ఆవరణలో గత ఐదు రోజులుగా నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు శోభాయమానంగా ముగిశాయి. ఐదవ రోజు పాటు కలెక్టరేట్ ఆవరణలో ప్రతిష్టించిన పరిపాలన గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియాంక తో కలసి జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు, అధికారులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో నంద్యాల జిల్లా అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజల సంక్షేమం, జిల్లాలో సుపరిపాలన మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.

జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రభుత్వ పాలనా విభాగాలు సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పరిపాలన వినాయకుడినీ ప్రార్థించినట్లు తెలిపారు. జిల్లాలో వ్యవసాయం మరింత అభివృద్ధి చెందాలని, పరిశ్రమల రంగం పురోగమించాలని, యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు లభించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రాచీన ఆలయాలు, చారిత్రక మరియు పర్యాటక ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందాలని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో జిల్లాకు తరలివచ్చి ఆయా ప్రాంతాలను సందర్శించేలా పర్యాటక రంగం అభివృద్ధి చెందాలని తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో ప్రతిష్టించిన పరిపాలన గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేసిన అనంతరం, నంద్యాల పట్టణంలోని చిన్న చెరువు ఘాట్ వద్ద నిర్వహించే వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి శోభాయాత్రగా తరలించనున్నట్లు తెలిపారు.

వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్య, విద్యుత్, అగ్నిమాపక తదితర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ సమైక్యంగా, భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిమజ్జన మహోత్సవంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ ఏవో సుబాకర్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణేశుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ భత్యాల చెంగల్రాయుడు.



రైల్వే కోడూరు సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్.

నియోజకవర్గంలో గణేష్ ని ఉత్సవాలు ఘనంగా జరుగుతున్న సమయంలో

రైల్వేకోడూరు మండలం రెడ్డివారిపల్లి గ్రామంలో గణేష్ మండపంలో కొలువుదీరిన విజ్ఞేశ్వరుని మాజీ శాసన మండలి సభ్యులు బత్యాల చెంగల్రాయుడు వినాయకుని దర్శించుకున్నారు, గ్రామస్తులు ఆయనకు స్వాగతం పలికి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించి వినాయకుని దర్శించుకోవాల్సిందిగా కోరారు, అనంతరం ఆయన మంటపములోనే విజ్ఞేశ్వర స్వామిని దర్శించుకున్నారు వేద పండితులు వేదమంత్రాలు చదివి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు తీర్థప్రదాయ ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు పిల్లలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు గణేష్ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు

కామేశ్వరి దేవి అమ్మవారి అలంకారానికి పట్టుచీరలు సమర్పణ



మహానంది, సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)మహానంది క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో అమ్మవారి అలంకారానికి పట్టు వస్త్రాలను సమర్పించారు. శుక్రవారం హైదరాబాదుకు చెందిన వారణాసి రామ్మోహన్రావు విజయలక్ష్మి దంపతులు పది పట్టు చీరలను చైర్మన్ నరాలు చంద్ర మౌలిశ్వర్ రెడ్డికి ,ఆలయ ఏవో మధుకి అందజేశారు. గత 15 సంవత్సరాలుగా ప్రతి ఏడాది ఈ పట్టు వస్త్రాలను సమర్పిస్తున్నారు. ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని వేద ఆశీర్వచనాన్ని అందించారు.

జర్నలిస్టులకు రైల్వే పాసులు పునరుద్ధరించాలి.

- ఎంపీ బైరెడ్డి శబరికి జర్నలిస్టుల వినతి



బనగానపల సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)

అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ గతంలో మాదిరిగా రైల్వే రాయితీ పాసులు మంజూరు చేయాలని కోరుతూ బనగానపల్లె ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరికి గురువారం వినతిపత్రం అందజేశారు. వార్తల సేకరణ నిమిత్తం వివిధ ప్రాంతాలకు ప్రయాణించే విలేకరులకు రైల్వే రాయితీ సౌకర్యం ఎంతో ప్రయోజనకరంగా ఉండేదని, కరోనా సమయంలో నిలిపివేసిన ఈ సదుపాయాన్ని పునరుద్ధరించేలా కేంద్ర రైల్వే శాఖ దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీని కోరారు. అలాగే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రైల్వే కాన్సెషన్ పాస్‌లు పునరుద్ధరించడంతో పాటు ఆరోగ్య భద్రత, ఇళ్ల స్థలాల కేటాయింపుపై చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎంపీ బైరెడ్డి శబరి... రైల్వే పాసుల పునరుద్ధరణ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం మరియు రైల్వే మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మాసం వేడుకలు



మల్లాపూర్ సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)

గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రతిభ అన్నారు. జాతీయ పోషణ మాసం ఉత్సవాల్లో భాగంగా మల్లాపూర్ మండలం రేగుంట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషకాహార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రభుత్వ పాఠశాలలో చదివి నిట్ పరీక్షలో పాస్ అయి రామగుండం సిమ్స్ కాలేజీలో ఎంబీబీఎస్ సీట్ సాధించిన రామాజీపేట్ కనికరపు అంజలి



రాయికల్ మండలం సెప్టెంబర్ 18(రిపబ్లిక్ న్యూస్)

ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రైవేట్ పాఠశాలలో చదివి నా వారి కన్నా ఎక్కువ మార్కులు సాధించి నేను కూడా డాక్టర్ అవుతాను అని తన చిన్ననాటి కలను సాధించుకున్న కనికరపు అంజలి

చిన్నప్పటి నుంచి డాక్టర్ కావాలి అనే లక్ష్యాన్ని పెట్టుకుని రామజి పేట గ్రామానికి చెందిన అంజలి తన కళను సహకారం చేసింది కష్టపడి చదివి పట్టుదలతో ముందుకు సాగిన ఆమె తాజాగా నిర్వహించిన నీట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి రామగుండంలోని సిమ్స్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీట్ సాధించింది జగిత్యాల జిల్లా రామాజీపేట గ్రామానికి చెందిన కానీకారపు రాజేష్ సునీత దంపతులకు ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె అంజలి చిన్నప్పటి నుంచే చదువుపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఆమె అనంతరం గురుకుల పాఠశాలలో చదివి పదవ తరగతిలో 9.8 ప్రతిభను చాటి అనంతరం గురుకుల పాఠశాల ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించి చదువులో మంచి ప్రతిభ కనబరుస్తు చిన్ననాటి నుంచి వైద్య వృత్తిపై ఆసక్తి పెంచుకున్నాది డాక్టర్ కావాలి అనే లక్ష్యంతో నీట్ ప్రవేశపరిక్షకు సిద్ధమైంది ప్రత్యేక కోచింగ్ తీసుకొని క్రమశిక్షణతో చదువుతూ ఎంబిబిఎస్ లో స్వీట్ సాధించడం జరిగింది. ఈ విషయంలో కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు హర్షం వెలిబుచ్చారు ప్రభుత్వ పాఠశాల గురుకుల విద్యతోనే తన ప్రతిభను చాటుకుని వైద్య వైద్య లో సీటు సాధించడం పట్ల గ్రామస్తులు అంజలిని అదే గ్రామానికి చెందిన దుగ్యాల విద్యాసాగర్ రావు, దుగ్యాల రాజేశ్వరరావు, కొత్తకొండ రవి గౌడ్, కొత్తకొండ రాజు గౌడ్, నాగేల్లిగంగారం లు అభినందించారు

మైతాపూర్ పారిశుద్ధ్య సిబ్బందికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన "నమస్తే విలేకరి గంగుల శ్రీనివాస్"





రాయికల్ మండలం సెప్టెంబర్,18(రిపబ్లిక్ న్యూస్)

పారిశుధ్య సిబ్బంది లేని గ్రామం అంటూ ఉండదు వారికి ప్రతి నెల ఒక దాతగా నేనున్నాను అని నమస్తే న్యూస్ విలేకరి గంగుల శ్రీనివాస్ రోజు వాడే వస్తువులను ఇవ్వడం పట్ల గ్రామంలో ఉన్న వారందరూ అతనికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతీ నెల ఇచ్చే సబ్బులు , సర్పులు మరియు కొబ్బరి నూనె వంటి వస్తువుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ నెల దాత నమస్తే న్యూస్ విలేఖరి గంగుల శ్రీనివాస్ ద్వారా కొనుగోలు చేసిన సబ్బులు, సర్పులు మరియు కొబ్బరి నూనె మొదలగు వస్తువులను ఈరోజు మండల వైద్య అధికారి అయిన డాక్టర్ కస్తూరి సతీష్ మరియు గ్రామ సర్పంచ్ తలారి నాగమని రాజేష్ , ఉప సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు అందజేయడం జరిగింది..ఈ కార్యక్రమంకు సహకరించిన దాత గంగుల శ్రీనివాస్ కు గ్రామ పంచాయతీ పాలక వర్గం తరుపున ధన్యవాదలు తెలిపారు

రాయికల్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్







రాయికల్ మండలం సెప్టెంబర్,18(రిపబ్లిక్ న్యూస్)

"దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆవిష్కరణకు నోచుకోక వార్త లోకంలో రెండుసార్లు వార్త ప్రచురితమైనందున స్పందించిన గౌడ సంఘ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ చివరకు ఈరోజు ప్రారంభశీ జరిగింది"జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారి సహకారం తో కుల సంఘాల బలోపేతానికి, అభివృద్ధి కి కృషి చేస్తా..కాటమయ్య రక్షణ కిట్లు గీతా కార్మికుల పాలిట శ్రీరామ రక్ష అన్నారు.గీతా కార్మికుల పెన్షన్ పథకం అర్హులు అందరూ ఉపయోగించుకోవాలి.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈత తాటి మొక్కలు నాటడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం.2ఎకరాల వరకు రైతులకు రైతు భరోసా నిధులు జమ అయ్యాయి.బీద మధ్యతరగతి రైతులు ప్రజల పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉంది అన్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ "విగ్రహ దాత శ్రీమతి వేముల చంద్ర భాగ జ్ఞాపకార్థం వేముల ప్రభాకర్ గౌడ్ విగ్రహాన్ని అందించారు వేముల పెరుమాళ్ళు తమ్ముడు వేముల ప్రభాకర్ గౌడ్" ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ,గౌడ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ గాండ్ర రమాదేవి అచ్యుతరావు, రాయికల్ మున్సిపల్ మాజీ కో ఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజీ మహేందర్ బాబు మండల నాయకులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, గౌడ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్ యూత్ వినాయక నవరాత్రులలో భాగంగా శ్రీరామ హృదయ కలశయాత్ర, కుంకుమ పూజ, మహా అన్నదానం...



రాయికల్ మండలం సెప్టెంబర్,18(రిపబ్లిక్ న్యూస్)

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో గుడికోట వాడలో టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవినాయక నవరాత్రులలో భాగంగా శుక్రవారం అర్చకులు యస్.పి ప్రదీప్ కమార్ మహిళా భక్తులచే ఘనంగా కుంకుమ పూజ చేయించారు. అనంతరం వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్, గడ్డం హన్మంత్ రెడ్డిల ఆధ్వర్యంలో అర్చకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశయాత్ర ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించి కలశంలో శ్రీరామ అనిపిస్తూ అక్షింతలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని, లోక కళ్యాణం జరుగాలనీ, దేశద్రోహులు, విదేశీ విద్రోహుల నుండి ధర్మం, ధర్మపాలకులు రక్షించబడాలని, శ్రీరామ తత్వం నామము ధ్వారా దేశానికి ధర్మానికి రక్షణ కలుగుతుందని అన్నారు. మనం ఆరాధించే దేవుడికి, దేవాలయాలకు అగౌరవం కలిగితే గౌరవాన్ని కాపాడటమే నిజమైన భక్తని, ఎవరి అస్తిత్వాన్ని వారు రక్షించుకుంటూ ఇతరుల అస్తిత్వాన్ని రక్షించడము అందరి బాధ్యత అని అన్నారు. అనంతరం వేయిమంది భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో టైగర్స్ యూత్ బాధ్యులు, వేల్పుల వెంకట సాకేత్, కొడిమ్యాల రాజశేఖర్ ద్యావనపెల్లి సాయి గణేష్, బద్దం శ్రేయాష్, ఏనుగు మేఘనాథ్, ఏనుగు విష్ణునాథ్, సురకంటి మహేష్, బద్దం రిష్వంత్ బద్దం జశ్వంత్, ఏనుగు సచిత్, వెల్మ నిధీష్, నోముల సాయి రామ్, దువ్వాక మణిరాజ్, ఎలేటి హర్షవర్ధన్, రాపర్తి మణీంద్ర, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రామాజీపేట గ్రామానికి చెందిన జక్కులేటి శేఖర్రావు మృతి

కుటుంబ సభ్యులను పరమర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





రాయికల్ మండలం సెప్టెంబర్,18(రిపబ్లిక్ న్యూస్)

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన నాయకులు జక్కిలేటి హరీష్ రావు తండ్రి శేఖర్ రావు మృతి చెందగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శేఖర్ రావు గారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు

అలాగే జగిత్యాల మండల కల్లెడ గ్రామ సర్పంచ్ గంగోత్రి భర్త మాజీ ఎంపీటీసీ పరుశురామ్ గౌడ్ అనారోగ్యంతో జగిత్యాలలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరమర్శించే ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్యలు వెంట గ్రామ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

థ్యాంక్యూ ఎమ్మెల్యే దగ్గుపాటి సార్

కార్మిక కుటుంబాలకు కాంట్రాక్ట్ ఉద్యోగాలు

మూడేళ్ల పోరాటానికి ఫలితం

ఎమ్మెల్యేను సత్కరించిన సీఐటీయూ కార్మికులు





అనంతపురం సంక్షేమం, సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్):

మున్సిపల్ కార్మికుల మూడేళ్ల పోరాటానికి ఎట్టకేలకు ఫలితం దక్కింది. కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పించాలన్న డిమాండ్‌పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేక చొరవ చూపడంతో నగరపాలక సంస్థ పరిధిలో 30 మంది కార్మిక కుటుంబ సభ్యులకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగాలు లభించాయి. దీంతో సీఐటీయూ ఆధ్వర్యంలోని మున్సిపల్ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల విధి నిర్వహణలో మృతి చెందిన మున్సిపల్ కార్మికుల కుటుంబాల్లో 12 మందికి, పదవీ విరమణ చేసిన కార్మికుల కుటుంబాల్లో 18 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు కార్మిక సంఘం నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కార్యాలయంలో దగ్గుపాటి ప్రసాద్‌ను శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. 30 నుంచి 40 ఏళ్ల పాటు నగర పారిశుధ్యానికి సేవలందించిన కార్మికులు పదవీ విరమణ అనంతరం ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు. అలాగే విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని చాలాకాలంగా పోరాటం చేస్తున్నామని తెలిపారు.కార్మికుల ప్రధాన డిమాండ్లపై స్పందించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ప్రత్యేక అధికారి, కమిషనర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రస్తుతం కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమితులైన 30 మందిని భవిష్యత్తులో శాశ్వత ఉద్యోగులుగా గుర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతపురం నగర జనాభా, విస్తీర్ణం పెరిగిన నేపథ్యంలో పారిశుధ్య కార్మికులపై పని భారం అధికంగా ఉందని, నగర అవసరాలకు అనుగుణంగా అదనపు మున్సిపల్ కార్మికులను నియమించాలని సీఐటీయూ నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నగర నాయకులు, మున్సిపల్ కార్మికులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

దేశ సమగ్రత సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడం మనందరి కర్తవ్యం

రాయికల్ తహసిల్దార్ ఎస్.నాగార్జున



రాయికల్ మండలం

సెప్టెంబర్,18(రిపబ్లిక్ న్యూస్)

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా రాయికల్ మండల తహసిల్దార్ కార్యాలయం&ప్రజావరిష్ కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరిశీచారు

ఈ కార్యక్రమంలో రాయికల్ తహసిల్దార్ ఎస్.నాగార్జున జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ యస్. నాగార్జున మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 నాటి చారిత్రక ప్రాధాన్యతను వివరించారు. 1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రాంతం విముక్తి పొంది భారతదేశంలో విలీనమైందని, అందుకే ఈ రోజును ప్రజాపాలన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా జరుపుతోందని అన్నారు. రజాకార్ల అరాచకాలను ఎదురించి, తెలంగాణ రైతాంగం, ప్రజలు చేసిన సాయుధ పోరాటం చరిత్రలో చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణాల విడిచిన వీరుల త్యాగాలను స్మరించుకుందామన్నారు దేశ సమగ్రతకు సర్వభౌమాధికారాన్ని కాపాడుకోవడం మనందరి ప్రాథమిక కర్తవ్యం మని ఉద్భాటించారు. ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బింగిచిరంజీవి జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూప్రజాస్వామ్య స్ఫూర్తిని, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజా పాలనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్.ఐ.పద్మయ్య, అధికారులు, ఎంపీవో సుష్మా, ఏపీవో దివ్య, సూపరింటెండెంట్, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.

గణనాథుడి సన్నిధిలో రమేష్ గౌడ్

పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు

గణనాథులను దర్శించుకున్న


బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్





అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు నగరంలోని పలు ప్రాంతాల్లో భక్తి సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణనాథుల మండపాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ నగరంలోని పలు ప్రాంతాలను సందర్శించి గణనాథులను దర్శించుకున్నారు. ఆయా మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి పూజలు చేశారు.వినాయక విగ్రహాలను దర్శించుకున్న సందర్భంగా నిర్వాహకులు రమేష్ గౌడ్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో ఉత్సవాల నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వినాయక చవితి ఉత్సవాలు ప్రజలను భక్తి భావంతో ఒక్కతాటిపైకి తీసుకువచ్చే ఆధ్యాత్మిక కార్యక్రమాలని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఉత్సవ కమిటీలు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, శాంతియుత వాతావరణంలో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ఎస్ఎంసి ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితా ప్రదర్శన

29న నూతన విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు

బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 18 ,(రిపబ్లిక్ న్యూస్):- రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసి) ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా విద్యాశాఖ అధికారులు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల యందు ఎస్ఎంసి ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాను శుక్రవారం మధ్యాహ్నం నుండి ప్రదర్శించారు. అయితే ముసాయిదా ఓటర్ల జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 25వ తేదీ స్థానిక పాఠశాల యందు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అభ్యంతరాల స్వీకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. అదేరోజు సాయంత్రం ఓటర్ల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఆ తర్వాత ఈ నెల 29న నూతన విద్యా కమిటీ సభ్యుల ఎన్నిక ప్రక్రియ ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు. అదే రోజు మధ్యాహ్నం 1.30 గంటల నుంచి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం (ఆర్ టి ఈ 2009) ప్రకారం నూతన పాఠశాల యాజమాన్య కమిటీ(ఎస్ఎంసి) సభ్యులు, చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక కొరకు ఈఎన్నికల ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఇందుకోసం ఆయా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు లేదా సంరక్షకులు పైన కనబరిచిన షెడ్యూలు ప్రకారం హాజరు కావాల్సిందిగా కోరారు.

ఎన్నికల ప్రక్రియ ముఖ్యమైన నిబంధనలు

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లి లేదా తండ్రి లేదా సంరక్షకులు వీరిలో ఒకరికి మాత్రమే ఓటు వేసే హక్కు ఉంటుందన్నారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడానికి కనీసం 50 శాతం మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. అప్పుడే కోరం ఉంటుందని చెప్పారు. ప్రతి తరగతి నుండి ముగ్గురు చొప్పున రిజర్వేషన్ నిబంధనల ప్రకారం సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.ఓటింగ్ ప్రాంగణానికి వచ్చేవారు తమ గుర్తింపు కార్డు అయినటువంటి ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డ్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు.

జిల్లా యువజన ఉత్సవాలకు యువతకు పిలుపు

ప్రతిభను చాటుకునేందుకు చక్కటి వేదిక.. అక్టోబర్ 1న పోటీలు

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 18)

జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి పిలుపునిచ్చారు. జిల్లా యువజన సంక్షేమ శాఖసెట్కూరు ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువజన ఉత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యువతలోని ప్రతిభ, సృజనాత్మకతను వెలికితీసేందుకు యువజన ఉత్సవాలు చక్కటి వేదికగా నిలుస్తాయని అన్నారు. 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు.

సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్ మాట్లాడుతూ..



అక్టోబర్ 1న కర్నూలులోని అశోక మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం ఐదు విభాగాల్లో పోటీలు ఉంటాయని వెల్లడించారు.

పోటీ విభాగాలు:

జానపద నృత్యం (గ్రూప్) జానపద గీతం (గ్రూప్)
నాటక్‌నుక్కడ్, పెయింటింగ్ ,కవితా రచన

జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలకు, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వారు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవుతారని తెలిపారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, పాల్గొన్న కళాకారులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేస్తామని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన యువతీ యువకులు, బృందాలు ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోలేని వారు అక్టోబర్ 1న ఉదయం 8.30 గంటలలోపు అశోక మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు నేరుగా వచ్చి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 8328181581 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, ఇంటర్మీడియట్ బోర్డు రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ లాలెప్ప, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతి రావు, సెట్కూరు సిబ్బంది శ్యామల, నిదీష్ కుమార్, శంకృబాయి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ్ గ్రామ యోజన నిధులను సకాలంలో వినియోగించాలి

ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతకు అమర్ రాజా బ్యాటరీస్‌లో శిక్షణతో పాటు ఉద్యోగావకాశాలు

ఎస్సీలకు ఎంఎస్ఎంఈ ల ఏర్పాటుపై విస్తృత అవగాహన కల్పించాలి: కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 18)

జిల్లాలో ఆదర్శ్ గ్రామ యోజన కింద అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేస్తూ ఎస్సీ జనాభా అధికంగా ఉన్న గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కార్యక్రమాల అమలు, నెట్ జీరో క్యాంపస్‌ల పురోగతిపై వివిధ సంక్షేమ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ గ్రామ యోజన కింద 50 శాతానికి పైగా ఎస్సీ జనాభా ఉన్న గ్రామాల్లో తాగునీరు, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన పనులను నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేసి నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద మంజూరైన నిధులు, ఖర్చు చేసిన మొత్తం, లబ్ధిదారుల వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. డీవీఎంసీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు.

ఎస్సీ కార్పొరేషన్ పోర్టల్‌పై విస్తృత ప్రచారం నిర్వహించి, ఎస్సీ లబ్ధిదారులను సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ), తయారీ, సేవలు, ట్రేడింగ్, వర్క్‌షాప్‌ల వంటి రంగాల్లో స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకునేలా



ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. పీఎంఈజిపి పై కొత్త మార్గదర్శకాలు వచ్చిన వెంటనే ప్రచారం చేపట్టాలని, ఆన్‌లైన్ దరఖాస్తుల్లో ఇబ్బందులు ఎదురైతే ప్రత్యేక సహాయం అందించాలని ఆదేశించారు.కలెక్టరేట్‌లో గిరిజన సహకార సంస్థ (జిసిసి) ఉత్పత్తులు, అరకు కాఫీ విక్రయానికి ప్రత్యేక అవుట్‌లెట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ట్రైబల్ వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు. అనంత అరణ్య ప్లాంటేషన్ కార్యక్రమాన్ని సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లలో వేగవంతం చేయాలని, అవసరమైన ప్రాంతాల్లో బోర్‌వెల్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.

జిల్లాలోని 171 ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ఆశ్రమ పాఠశాలల్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు నెడ్‌క్యాప్ అధికారులు తెలిపారు. టెండర్ ప్రక్రియ పూర్తయినందున పనులను కర్నూలు జిల్లాలో త్వరగా ప్రారంభించేలా సంబంధిత సంస్థలతో సమన్వయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.బీసీ, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు, కాంపౌండ్ వాల్స్, పారిశుధ్యం తదితర మౌలిక వసతులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలని సూచించారు.



అన్‌కనెక్టెడ్ హ్యాబిటేషన్ల పూర్తి జాబితా రూపొందించి, అవసరమైన చోట కల్వర్టులు, చిన్న వంతెనలు, బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పిఎంజెవికె కింద 500 పడకల మైనారిటీ బాలుర హాస్టల్ నిర్మాణానికి అందుబాటులో ఉన్న స్థలాలను వినియోగించే అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు.

అమర్ రాజా బ్యాటరీస్‌లో శిక్షణతో ఉద్యోగావకాశాలు తిరుపతికి చెందిన అమర్ రాజా బ్యాటరీస్ సంస్థలో ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతకు ఏడాది పాటు శిక్షణతో పాటు నెలకు రూ.13 వేల స్టైపెండ్, శిక్షణ అనంతరం ఉద్యోగం కల్పించి రూ.25 వేల నెలవారీ వేతనం అందించే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన 19 నుంచి 35 ఏళ్ల వయస్సు గల ఎస్సీ, బీసీ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

సమావేశంలో సీపీఓ భారతి, డ్వామా పీడీ నరసింహారెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక, బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సురేష్, నెడ్‌క్యాప్ అధికారి వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

యువజన ఉత్సవాల్లో యువత పాల్గొని ప్రతిభను చాటాలి.

..జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



నంద్యాల, సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)

నంద్యాల జిల్లా యువజన ఉత్సవాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా యువజన సంక్షేమ శాఖసెట్కూరు ఆధ్వర్యంలో నిర్వహించబడనున్న నంద్యాల జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ యువత తమ ప్రతిమను ప్రదర్శించడానికి యువజన ఉత్సవాలు అద్భుత వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీయువకులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను చాటుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖాధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ నెల 30 న యస్.వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, నంద్యాల లో జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలు ఐదు విభాగాల్లో నిర్వహించబడతాయని.... వీటిలో 1) జానపద నృత్యం (గ్రూప్), 2) జానపద గీతం (గ్రూప్), 3) నాటక్ నుక్కడ్ , 4) పెయింటింగ్ 5) కవితా రచన ఉన్నాయని సెట్కూరు సీఈఓ డా కె. వేణుగోపాల్ తెలిపారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విజేతలు రాష్ట్ర స్థాయికి, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన వారు జాతీయ స్థాయికి ఎంపికవుతారని తెలిపారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, మరియు పాల్గొన్న కళాకారులకు పార్టిసిపేషన్ సర్టిఫికేట్లు అందజేయబడతాయన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన యువతీ యువకులు తమ పేరు లేదా బృందం పేరును వెబ్ లింక్ https://bit.ly/ndldyf26 ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోలేని వారు సెప్టెంబర్ 30న ఉదయం 8.30 గంటలలోపు నేరుగా కళాశాలలో వచ్చి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు మొబైల్ నంబర్లు 92922 07601 లను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి సునీల్ సక్సెనా, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సోమ శివా రెడ్డి, ఇంటర్మీడియట్ విద్యాధికారి శంకర్ నాయక్, జిల్లా క్రీడల అధికారి రాజు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మై భారత్ జిల్లా యువజన అధికారి ఐజయ్య, యస్.వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ రెడ్డి ప్రిన్సిపాల్ హరిప్రసాద్ రెడ్డి , సెట్కూరు పర్యవేక్షణ అధికారి శ్యామల పాల్గొన్నారు.

లక్ష్యం- క్రమశిక్షణ-కృషితోనే విద్యార్థుల విజయానికి బాట

100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికాబద్ధంగా చదవాలి: కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 18)

విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉన్నత విద్యతో పాటు మంచి ఉద్యోగ అవకాశాలను సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అన్నారు.

గూడూరు మండలం పెంచికలపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి విద్యాబోధన, మధ్యాహ్న భోజనం, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.

ప్రతిరోజూ పాఠశాలలో బోధించిన పాఠాలను అదే రోజు ఇంటి వద్ద పునశ్చరణ చేసుకోవాలని, సందేహాలను ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. హోంవర్క్‌ను సకాలంలో పూర్తి చేయడంతో పాటు కష్టంగా అనిపించే సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రస్తుతం పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణత 90 శాతంగా ఉందని, దానిని 100 శాతానికి తీసుకెళ్లేలా విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. ఎఫ్ఏ-1 పరీక్షల్లో 30కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.

స్మార్ట్‌ఫోన్‌లను కేవలం వినోదానికి కాకుండా విద్యాభ్యాసానికి ఉపయోగించుకోవాలని, ముఖ్యంగా ఇంగ్లీష్‌తో పాటు ఇతర విద్యా అంశాలను నేర్చుకునేందుకు డిజిటల్ వనరులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం పడుతున్న కష్టాన్ని అర్థం చేసుకుని వారిని గౌరవించాలని, ఇంటి పనుల్లో సాధ్యమైనంత వరకు సహకరించాలని తెలిపారు.

పేదరికం, ఇతర ఇబ్బందులు జీవితంలో ముందుకు



సాగేందుకు అడ్డంకులు కాకూడదని, విద్య ద్వారా ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని మార్చుకోవచ్చని చెప్పారు. బాలికలు ఉన్నత విద్యను కొనసాగించి, తమ కాళ్లపై తాము నిలబడిన తర్వాతే వివాహం గురించి ఆలోచించాలని సూచించారు. బాల్యవివాహం చేసే ప్రయత్నాలు ఉంటే వెంటనే ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.విద్యార్థులు సమస్యలు ఎదురైనా ధైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ఇతరులపై ద్వేషం, ఈర్ష్య, కక్ష వంటి భావాలకు దూరంగా ఉండి అవసరమైనప్పుడు ఇతరులకు సహాయం చేసే మంచి మనసును పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు.

మధ్యాహ్న భోజనంపై ఆరా

పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను కలెక్టర్ నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అన్నం సరిగా ఉడుకుతోందా, భోజనం సరిపడా అందుతోందా, కూరలు, సాంబార్ నాణ్యత ఎలా ఉంది, కూరగాయలు వినియోగిస్తున్నారా అనే అంశాలపై ఆరా తీశారు. భోజనం నాణ్యంగా, తగినంతగా అందుతోందని విద్యార్థులు తెలిపారు.

అనంతరం తాగునీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, వంటగది తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. కిచెన్‌ను తనిఖీ చేసి విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించేలా వంట సిబ్బందిని ఆదేశించారు.

మొక్కల సంరక్షణపై సూచనలు

పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలను పరిశీలించిన కలెక్టర్ గానుగ, వేప వంటి చెట్లను విరివిగా పెంచాలని సూచించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ ఇళ్ల వద్ద మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు. మిశ్రమ పంటల సాగుతో పాటు ఎకరానికి కనీసం ఒక చెట్టు ఉండేలా తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు.

ఏపీ ప్రజలకు భారీ ఊరట..!

..రెసిడెన్స్ ప్రూఫ్‌గా రేషన్ కార్డు, ఆధార్.. ఉత్తర్వులు జారీ.

అమరావతి సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెసిడెన్స్ సర్టిఫికెట్, ప్రూఫ్ ఆఫ్ రెసిడెన్స్ కు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రేషన్ కార్డు, ఆధార్‌ను వివిధ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు సహా అన్ని ప్రయోజనాలకు నివాస రుజువు (రెసిడెన్స్ ప్రూఫ్)గా ఉపయోగించుకోవాలని తెలిపింది. పీవీటీజీ (ఆదివాసీ గిరిజనులు) కుటుంబాల వారికి ఆధార్ నమోదు, అప్డేట్ కోసం తహసీల్దార్లు నివాస ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా కొన్ని మార్పులు చేస్తూ కొత్త జీవోతో మరింత స్పష్టత ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థల్లో అడ్మిషన్లతో పాటుగా కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో నియామకాలకు రెసిడెన్స్ ప్రూఫ్‌గా రేషన్ కార్డు, ఆధార్ ఇవ్వొచ్చన్నారు. అలాగే వివిధ నియామకాలు, సైనిక దళాల రిక్రూట్‌మెంట్ తదితర నిర్దిష్ట ప్రయోజనాల కోసమే నివాస ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఒకవేళ ఇప్పటికే వాటిని ఇచ్చి ఉంటే.. మళ్లీ జారీ చేయాల్సిన అవసరం లేదని కూడా స్పష్టత ఇచ్చారు. తహసీల్దార్ల ద్వారా నివాస ధ్రువీకరణ పత్రాల జారీపై బుధవారం ఉత్తర్వులు జారీ చేయగా.. మరోసారి ఆ ఉత్తర్వుల్ని సవరిస్తూ కొత్తగా మరో జీవో ఇచ్చారు.

ఏపీ ప్రభుత్వం నివాస ధ్రువీకరణపత్రాల జారీ అధికారాన్ని మళ్లీ తహసీల్దార్లకు అప్పగించింది. ఈ నివాస ధ్రువీకరణ పత్రం కావాలంటే ఆధారాలతో దరఖాస్తుల్ని తహసీల్దారుకు సమర్పించాలన్నారు. ఒకవేళ ఎలాంటి ఆధారాలు లేకపోతే తహసీల్దారు స్థానికంగా విచారణ చేసి నివాసాన్ని ధ్రువీకరించి పత్రం జారీచేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తాజాగా కొన్ని మార్పులు చేసి కొత్తగా జీవోను జారీ చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com